నెం 1134
వివాహాది శుభకార్యములకును పట్టుచీరలకు
మెహర్ క్లాత్‌షాప్

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 13

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
అరుచులోని అశక్తులు అనుగ్రహించి మెదడు అవయవములకు తత్తేజాన్ని కలిగించును
కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19. లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1

విజయవాడ, బుధవారం 13.4.1966 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 10 పైసలు

ఆంధ్రకు ఈ ఏడు 8½ లక్షల టన్నుల అమ్మోనియా ఎరువులు సప్లయి

కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

మెట్టతాలూకాల రైతులకు ప్రత్యేక పరపతి సంస్థ ఏర్పాటు: బ్రహ్మానందరెడ్డి ప్రకటన

"తక్కువ కాలం పంటలు 6 లక్షల ఎకరాలలో వరి: లక్ష ఎకరాలలో జొన్న"

("ఆంధ్రపత్రిక" విలేకరి) హైదరాబాద్, ఏప్రిల్ 12

ఆంధ్రప్రదేశ్‌కు ఈసారి 8 లక్షల 52 వేల టన్నుల అమోనియం సల్ఫేట్ కేంద్రప్రభుత్వం కేటాయించిందనీ, క్రిందటేడు 3 లక్షల 10 వేల టన్నులే కేటాయించారనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యివాళి అసెంబ్లీ నిలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అధికారులు, ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరై ఈ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టునుంచి కాల్వలోకి నీరు విడిచే కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని జూన్‌లో చేయవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని ఆహ్వానించామనీ, ఆమె అంగీకరించారని ముఖ్యమంత్రి తెలిపారు.

కేంద్ర నీటిపారుదలశాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ ఏప్రిల్ 27 వ తేదీన ఇక్కడకు రానున్నారని, నాగార్జునసాగర్‌కు వారు వెడతారనీ, రాష్ట్రంలోని నీటిపారుదల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులగురించి వారు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో సమాలోచనలు చేస్తారని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా, గోదావరి జలాల పంపకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిఅభిప్రాయాన్ని కలిగివున్నదన్నారు.

ముఖ్యమంత్రి యిలా చెప్పారు : "ఈ రాష్ట్రంలో ఈ సారికు రసాయనిక ఎరువులు 15 లక్షలలో ఇప్పుడు సహకార సంఘాల ద్వారానూ, ఇతరత్రానుగూడా అందులో నాల్గోవంతు మాత్రమే అందుతోంది.

"ఈ రాష్ట్రంలో తైచుంగ్, తైవాన్ ముప్పగు తక్కువకాలం పంటలు ఆరు లక్షల ఎకరాల్లో వరి, ఒక లక్ష ఎకరాలలో జొన్న వేయ్యదలిచాము. అయితే ఈ పంట రాలుబడి మొదటిపంటకంటే రెండోపంటలో హెచ్చుగా వుంటోందని మా భావం.

"మహబూబ్‌నగర్ జిల్లాలో ఒకచోట ఎకరానికి 35 బస్తాలు కూడా ఈ లక్కువ కాలపుపంట జొన్నను ఒక రైతు పండించాడు. ఆ పంట కోతకు వచ్చు లక్షణమని అవ్వాయించాడు. వరేనని అంగీకరించాను.

"మెట్టతాలూకాల్లో రైతులకు పరపతి వ్యవస్థ నొకదానిని నెలకొల్పదలిచాము. సహకార సంఘాలు బాగా పనిచేయనిచోట, పరపతి సౌకర్యాలు పరిగా అందవు. మెట్టతాలూకాల్లో ఈ వ్యవస్థ సమర్థం అందుతుంది. మన రాష్ట్రంలో 86 లక్షల ఎకరాల్లో పల్లపు పంట వున్నది. ఎరువులు పెంచడలపాగు జరిగే చోట హెచ్చుగా సరఫరా చేయు ఏర్పాటు చేయుటకుతోడు మిగిలా ప్రాంతాలకుగూడా తగినంత వున్నదానిలో సరఫరా చేయదలిచాము.'

ఎన్నికల ఏర్పాట్లు

"వచ్చే ఎన్నికల ఏర్పాట్లుగూర్చి కాంగ్రెస్ అధ్యక్షులతో ఢిల్లీలో సమాలోచనలు చేశాము. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ఆధారంగా బాంబేలో జరిగే అఖిలభారత కాంగ్రెస్ సభలో సెప్టెంబర్‌మాసంలో నిర్ణయమవుతుంది. కాంగ్రెస్‌పక్షం చిన్నసమూహాల్ల దేశమంతా ఒక కోటి రూపాయలు చేయదలిచింది. మన రాష్ట్రంలోగూడా తగు పనుల్ల చేయదలిచాము."

"ఇప్పుడు శాసనసభలోవున్న సభ్యులలో మూడింట ఒకవంతు కొత్త అభ్యర్థులను పెట్టడం సంప్రదాయంగా పనిచేస్తోంది. చాలకాలం శాసనసభలో పనిచేసినవారు మళ్లీ ఎన్నికలకు నిలవరాదనే నిషేధం ఆచరణలో పనిచేయదు. ప్రయోజనకరమైన సభ్యులకు తావువుండాలి. క్రిందటిసారి ఎన్నికల్లో 301 స్థానాల్లో కాంగ్రెస్ 179 గెల్చుకొన్నది. తర్వాత చేరినవారితో శాసనసభలో అయిదింటి నాల్గువంతులు కాంగ్రెస్ సభ్యులున్నారు. వచ్చే ఎన్నికలకు యోగ్యతాగల్లలు, గెలిచే అవకాశాలు, ప్రజాభిప్రాయం గమనించే కాంగ్రెస్ అభ్యర్థులను ఇప్పుడున్న రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం నిర్ణయించి కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి సిఫార్సుచేస్తోంది. వచ్చేఎన్నికల్లోగూడా కాంగ్రెస్ అధికసంఖ్య స్థానాలను గెలుచుకోగలదు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈనెల 9 వ తేదీ అద్భుత నాగప్రతినిధి వర్గం నాయకులతో సమాలోచన జరిపినప్పటి ఫోటో ఇందులో ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కుహూటోహాయ్ (ఎడమవుచి బూడిదరంగు వ్యక్తి) శాంతిసాధన సంఘం సభ్యులు శ్రీ బి. పి. వాలిహో (ఎడమవుచి రెండవవ్యక్తి) దెవరెండు మైఖేల్ కుట్ (ఎడమవుచి మీద టోపీ వ్యక్తి) లను చూడవచ్చు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి స్టోర్సులు

ఢిల్లీ యోచన: రాష్ట్ర ఆర్థికమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" విలేకరి) హైదరాబాద్, ఏప్రిల్ 12:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సబ్సిడీగా వాడకం దారుల సహకార స్టోర్సులు ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్ర ఆర్థికమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నేటి సాయంత్రం ఇక్కడి చెప్పారు.

కేంద్ర సంక్షేమ సంఘం నిర్వహించిన మాన్యుమెంట్లు సందర్భంగా బహుమతి ప్రదానోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ డా. చెన్నారెడ్డి ఈ విషయం చెప్పారు. ఉద్యోగులు తమ జీతాల స్కేళ్లు, కరువు భత్యం పెంచాలని ఆందోళన చేయడంకంటే సాంఘిక, ఆర్థిక విషయాలలో ఇంకొకటైన శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.

చదువురాని పర్వకులకంటే ప్రభుత్వోద్యోగులు వాడకందారుల సహకార స్టోర్సులను సమర్థతతో నిర్వహించుకో గలరని తాము విశ్వసిస్తున్నట్లు ఆర్థిక మంత్రి చెప్పారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య వివక్షత చూపడం, అటువంటివైన పద్ధతి అనీ, ఇది కేవలం సర్దుబాటుకు సంబంధించిన విషయం మాత్రమేనని వివరించారు.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలను దేశ వ్యాప్తంగా విస్తారం చేయాలనీ, నైపుణ్యంతో కూడిన సంస్కృతి, ఆరోగ్యకరమైన వాతావరణంకల పాదరాబాదు నగరాన్ని భారతదేశానికి రెండవ రాజధానిగా చేయదగునని కూడా డా. చెన్నారెడ్డి సూచించారు.

జంట నగరాలలోని కేంద్ర ప్రభుత్వోద్యోగుల పిల్లలకు ప్రభుత్వం విద్యా సదుపాయాలు కల్పించ గలదని ఆయన హామీ ఇచ్చారు.

పంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎల్. రవుత్ మంత్రికి స్వాగతం చెబుతూ జంట నగరాలలో సుమారు 30 వేల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఉన్నారని చెప్పారు. ఆకాశవాణి డైరెక్టరు డా వీరభద్రరావు వందన సమర్పణం చేశారు

లాంతరుతో 60 మంది పాకిస్తానీల చే సరిహద్దుల ఆక్రమణ

కలకత్తా, ఏప్రిల్ 12—పలువురు శనివారోలక అరవైమంది పాకిస్తానీలు లాంతరు పట్టుకుని భారత్ భూభాగంపై ఆక్రమంగా నడిచి స్వాన్ సరిహద్దు చౌకీ దగ్గరగల ముగ్గురు కానిస్టేబుల్లపై దమర్వ్యం నేశారు. ఈ స్వాన్ చౌకీ, సరిహద్దు కెంగాల్ పోలీసు పికిస్తాన్ సరిహద్దులో వున్నది.

ఈ దుండగులు, అక్రమ ప్రవేశానికి అనేసు చేయుబడ్డ ఒక పాకిస్తానీని ఆమ భూదాతీనుకు పారిపోయారని అధికారికంగాతెలిస్తోంది.

భారత చౌకీకి చెందిన ఒక రైఫిల్సు 5 బారుల మందుగుండు సామగ్రి కూడా ఈ దుండగులు ఎత్తుకుపోయారు.

జనవరి నెలలో తాష్కెంట్ ఒప్పందం జరిగిన తర్వాత ఇలాంటి సంఘటన జరగటం ఇదే మొదటిసారి.

కచ్ సరిహద్దుల్లో 610 మైళ్ల రోడ్లు

14 కోట్ల వ్యయంతో నిర్మాణ పథకం అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : కచ్ సరిహద్దు ప్రాంతంలో మొత్తం మీద 610 మైళ్ల పొడవు రోడ్లు వేయడానికి పథకాలు రూపొందించడం వీటిలో చాలా వాటి నిర్మాణం కొనసాగించడం కూడా జరిగినట్లు రవాణా మంత్రి శ్రీ నంజీవరెడ్డి లోక్ సభలో నేడు చెప్పారు.

ఈ పథకానికి సుమారు రు 14 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని ఆయన అన్నారు.

—:o:—

"జలియన్ వాలా బాగ్ దినం"

ఢిల్లీలో బహిరంగ సభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం రేపు ఇక్కడ "జలియన్ వాలా బాగ్ దినం" పాటిస్తుంది.

ఈ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన రామలీల మైదానంలో ఒక బహిరంగ సభ ఏర్పాటు అవుతుంది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తారు.

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం ప్రధానమంత్రి ప్రసంగాన్ని రేపు సాయంత్రం 6 గంటలకు రికార్డు చేస్తుంది.

మళ్లీ రాత్రి 10—15 గంటలకు ప్రధాన మంత్రి ప్రసంగంలోని కొన్ని భాగాలను ఢిల్లీ కేంద్రం ప్రసారం చేస్తుంది.

గోదావరి ఆనకట్ట మరమ్మతు పని

వర్షాకాలం తర్వాత ప్రారంభం: లోక్‌సభలో డాక్టర్ కె.ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 :

గోదావరి ఆనకట్ట మరమ్మతు కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చే వర్షాకాలం తర్వాతి చేబట్టగలదని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ సహాయ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు నేడు లోక్ సభలో తెలియజేశారు.

ఈ అనకట్ట క్రింద పదిలక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగలదని ఆయన అన్నారు.

ఈ ఏడాది దేశంలో వరదలు అంతగా లేనందువల్ల ప్రతి ఏడూ జరిగే నష్టంలో పదవవంతు నష్టం (రూ. ఏడు కోట్లు) మాత్రమే జరిగిందని ఆయన తెలిపారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి : సాంకేతిక సంఘం ఏర్పాటు

పెద్ద ఎత్తున విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కార్యక్రమాన్ని చేబట్టే సంస్థను కట్టుదిట్టం చేయడంకోసం ఒక సాంకేతిక సంఘాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తోందని డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

వచ్చే 15 సంవత్సరాలలోను పాలుకు 30 లక్షల కిలోవాట్ల చొప్పున అదనంగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవలసి వుందని, 1980 నాటికి అరుకోట్ల కిలోవాట్ల విద్యుదుత్పాదక శక్తి లక్ష్యాన్ని చేరుకొనడానికి ఇది అవసరమని ఆయన అన్నారు.

తమ మంత్రిత్వశాఖ పద్దులపై జరుగుతున్న చర్చలో డాక్టర్ రావ్ జోక్యం చేసుకొని గత ఏడాది నీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగాలలో, ఇదివరకు ఎన్నడూ లేనటువంటి

(మిగతా 2 వ పేజీలో)

విషాహారం తిన్న ముగ్గురు వ్యక్తుల మృతి

మరొకరి పరిస్థితి ప్రమాదకరం

కోయంబత్తూరు, ఏప్రిల్ 12 : ఇక్కడకు 14 మైళ్ల దూరంలోని సుళూరు సమీపాన గల కన్నంపాలయంలో విషాహారం తిన్నట్లు అనుమానించబడిన ముగ్గురువ్యక్తులు నిన్న రాత్రి మరణించారని, ప్రమాదకర పరిస్థితిలో ఉన్న మరొక వ్యక్తిని ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చటం జరిగిందనీ, నేడు పోలీసులు తెల్పారు.

ఈ ప్రమాదానికి గురి అయిన వారందరూ ఒకే కుటుంబానికి చెందినవారు. చోళ్లతో తయారైన వంటకాలు తిన్న మీదట వీరందరికీ, వాంతులు ప్రారంభమయ్యాయట. అక్కడికక్కడే ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరొకరు ఆస్పత్రిలో చనిపోయారు. నాలుగవ వ్యక్తికి ప్రస్తుతం విషత్తు జరుగుతున్నది. మరణించిన వారిలో స్త్రీ కూడా ఉన్నది.

న్యూయార్క్ ప్రతి మార్కెట్

న్యూయార్క్, ఏప్రిల్ 12

ప్రారంభం ధర	22 35
ముగింపుధర	

విద్రోహ నాగులతో ప్రధాని చర్చలు సమాప్తం

కొన్ని అపార్థాలు తొలగినట్లు వెల్లడి

మరికొన్ని సమావేశాలు జరిగే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నాగ విద్రోహుల ప్రతినిధివర్గం నాయకులతో, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రెండు రోజులుగా జరిపిన రాజకీయ సంబంధమైన చర్చలు నేడు ముగిశాయి. ఐతే పరిష్కార మార్గంలో చెప్పుకోతగ్గ ప్రగతి యేమీ యీ చర్చలు సాధించలేదని తెలుస్తోంది.

నాగవిద్రోహ నాయకుడు కుహూటో సుఖాయ్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిర చర్చలు నిన్న తర్వాత, నేడు సాయంకాలం 40 నిమిషాలు జరిగాయి. అయితే ఈ రాజకీయ చర్చలవల్ల కొన్ని నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు రూపొందాయని చెప్పవచ్చును. వీటిని, నాగ విద్రోహులు జాగ్రత్తగా ఆలోచించు కోడానికి ఈ చర్చలు మార్గదర్శకాలైనాయి.

శ్రీమతి ఇందిరాగాంధి యీ చర్చల సందర్భంగా నాగా విద్రోహులకు సమస్య పరిష్కారం అన్నది ఎలాంటి పరిస్థితులలో నైనా భారతదేశపు సమగ్రతలో భాగంగా ఉండే తీరులోనే సాధ్యమవుతుందని, స్పష్టీకరించి ఉంటారని అభిజ్ఞ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

మున్ముందు యింకా కొన్ని సమావేశాలు జరుగుతాయని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆ సమావేశాలలో మరి కొంత ప్రగతి సాధ్యమని కూడా ఆయన అన్నారు.

అధికార ప్రకటన యిలా ఉంది: "ఈ రెండు రోజుల చర్చల ఫలితంగా చాలా అపార్థాలు తొలగిపోయాయి."

ఈ అపార్థాలు యుద్ధ విరమణకు సంబంధించిన షరతులకు చెందినవని, నాగ విద్రోహ ప్రాతినిధ్యం ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నాగా విద్రోహుల ప్రతినిధి చర్చల తీరు తెన్నుల మీద ఎలాంటి వ్యాఖ్యానము చేయ నిరాకరించారు. ఇంకుమించు కొన్ని తేడాలతో అధికార ప్రకటనే ప్రకటించారు.

అంతేకాదు నాగా విద్రోహుల తరఫున నెలకడిన ప్రకటనలో అధికార ప్రతినిధి అన్నట్లు యీ చర్చలలో రూపొందిన "ఖచితమైన ప్రతిపాదనలేవీ" ఉల్లంఘించబడలేదు.

అంతేకాదు. యీ ప్రకటన నాగా విద్రోహ ప్రాతినిధ్యపు నాయకుణ్ణి— "ఫెడరల్ రివల్లిక్ నాగా లాండ్" అంటూ వారు పేర్కొనే—ప్రాంతపు ప్రధానమంత్రిగా కూడా పేర్కొన్నది.

మిజో కొండల జిల్లాలో పరిస్థితి

నందాతో చాలిహా చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : అస్సాంలోని మిజో కొండల జిల్లాలో ఇటీవల జరిగిన అల్లర్ల అనంతరం నెలకొన్న పరిస్థితిని గూర్చి, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చలిహో, దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందాతో నేడు చర్చించినట్లు తెలిసింది.

దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

మిజో కొండల జిల్లాకు సంబంధించిన కొన్ని పరిపాలనా సమస్యలు పరిశీలించబడినట్లు తెలిసింది.

1967 ఫిబ్రవరి 19-27 తేదీల మధ్య

దేశవ్యాపితంగా వారం రోజుల్లో ఎన్నికలు ముగింపు

అదనంగా 15 వేల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు :

పట్నా, ఏప్రిల్ 12 :

రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ జరిగే కాలాన్ని వారం రోజులకు తగ్గించాలని, ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. కె సుందరం ప్రకటించిన అభిప్రాయాన్ని, 16 రాష్ట్రాలను, తొమ్మిది కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఎన్నికల ముఖ్యాధికారులు సన్న అమోదించారు.

ఎన్నికల ముఖ్యాధికారులు నిన్న యిక్కడ సమావేశమైనారు. ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీలోగా ఎన్నికలు జరపాలన్న శ్రీ సుందరం సూచనకు కూడా వారు అంగీకారం తెలిపారు.

ప్రతి శాసనసభా నియోజకవర్గంలోనూ ఎన్నిక ఒక్కరోజులో పూర్తికావాలనీ, పార్లమెంటరీ నియోజకవర్గంలో రెండురోజుల లోగా ముగియాలనీ ఎన్నికల కమిషనర్ చేసిన సూచనను సమావేశం పరిశీలించింది. పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగే రెండు రోజుల పోలింగ్‌లోనూ మధ్య ఒకటి రెండు రోజులు వ్యవధి ఉండాలని కొందరు సభ్యులు చేసిన సూచనను ఎన్నికల కమిషనర్ అంగీకరించారు.

వోటర్ల సౌకర్యంకోసం, రానున్న ఎన్నికలలో 15 వేల పోలింగ్ స్టేషన్లు అదనంగా తెరవాలని సమావేశం తాత్కాలికంగా నిర్ణ

(మిగతా 5 వ పేజీలో)

నువాననూ, తాజాదనాన్ని పూర్తిగా కాని వచ్చుటకు, మీ సంతృప్తి కొరకు మేలైన వర్జినియా పొగాకులు నిపుణతతో మిశ్రమించబడినవి.

చిట్టచివరి వరకూ మంచిది!

Panama 20 CIGARETTES

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

(GTC)-452 TRL Greens' Advtg.

BOOKS & PERIODICALS

"Revenue Test Part I & Criminal Judicial Test Andhra Pradesh) Questions / Answers for all parts available. Apply: Account Test Institute. Egmore Madras—"

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 3/— Model Letter Writer & Business Correspondence రు. 2-50. పోస్టేజి అదనం.
A. S. MONEY & Co., (A P.), 24 Veerasami Pillai St. Madras-1.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం.

మా ప్రధాన వైద్యులు
ఆర్ శంకరనారాయణన్, B.A.Bl

ప్రసిద్ధ సిద్ధవైద్యులు, చర్మవ్యాధులనిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తాపర,తెల్ల మచ్చలు,చిడుము సవాయి వగైరా వ్యాధులుగలవారు వారినంప్రదించి, ఔషధ ములు పుచ్చుకొనండి.
బెంగోలు : 13—4—66 కొచ్చిన్ లాడ్జి.
పీరూ : 14—4—66 ఉడిపి లాడ్జి.
గుంటూరు : 15—4—66 ఉడిపి శ్రీకృష్ణ భవన్, రైల్వేస్టేషన్ రోడ్, విజయవాడ: 16 & 17 మాడరన్ కేఫ్,సామారంగంచౌక్.
మచిలీపట్నం: 18—4—66 బందరుభవన్.
సంప్రతించు వేళలు : ఉ.8-12 & సా.2-5.
ANANDA VAIDYASALA, PALNI (S.I.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నోటిఫికేషన్

ఈ క్రింది కోర్సులలో క్రాఫ్ట్స్‌మెన్‌షిప్ సర్టిఫికేటు మంజూరు చేయుటకై కాకినాడయందలి ఆంధ్రా పాలిటెక్నిక్‌లో 1966 జూన్ 27 న మరియు అటుతరువాత పరీక్షలు నడుపబడును.

1. ఆటో—వర్కింగ్
2. కార్పెంటరీ అండ్ కాబినెట్ మేకింగ్
3. ఎలెక్ట్రిక్ అండ్ గ్యాస్ వెల్డింగ్
4. ఎలెక్ట్రిక్ వైరింగ్
5. జనరల్ మెకానిక్స్
6. హాండ్‌లూం వీవింగ్.

కాకినాడయందలి ఆంధ్రా పాలిటెక్నిక్‌నకు చెందిన ఇండస్ట్రియల్ స్కూలునందు చదివి యుండకూడా పరీక్ష వ్రాసి విద్యార్థులందరు యీ పరీక్షలకు హాజరు కావచ్చును. మరియు గుర్తింపబడిన యేపారిశ్రామికపాఠశాలయందు గాని నిర్ణీత కోర్సులో శిక్షణ పొందినవారు కూడా యీ క్రింది షరతులను సంతృప్తిపరచి యీ పరీక్షకు హాజరుకావచ్చును.

(ఎ) తేది 15—5—66 నాటికి ప్రిన్సిపాల్‌నకు ఆమోదకరముగా నుండునట్లు యే సంస్థయందైననూ లేక సంస్థలయందైననూ ఆయా వృత్తులందు ప్రత్యక్ష అనుభవము పొంది యుండవలెను. ఈ అనుభవము ఎలెక్ట్రికల్ వైరింగ్ పరీక్షకు కనీసము రెండు యేండ్లు మరియు యితర పరీక్షలకు ఆరు యేండ్లు అవసరమై యుండును.

(బి) తేది 15—5—66నాటికి అభ్యర్థి 18 యేండ్ల వయస్సునకు తక్కువగా యుండరాదు. ఈ వయోపరిమితి సడలింపబడును.

గమనిక: కనిన విద్యార్హతా నిబంధనలు యేవియు నిర్ణయించబడి యుండలేదు.

(2) ఇతర వివరములు మరియు నిర్ణీత దరఖాస్తు ఫారములు కావలసినవారు ప్రిన్సిపాల్, ఆంధ్రాపాలిటెక్నిక్, పి. బి. నెం: 50, కాకినాడ—1 వారి ఆఫీసునుండి స్వయముగా లేక అభ్యర్థనపై పొందవచ్చును. అభ్యర్థనపై పొందగోరు వారు ప్రిన్సిపాల్‌నకు తమ అభ్యర్థనతోపాటు 25 పైసలు పోస్టేజిగల 9"X4" కవరు జతపర్చి సంప్రదించవలెను.

అన్నివిధముల భర్తీచేసిన దరఖాస్తు ఫారములు అందుకొనుటకు నిర్ణయించిన ఆఖరు గడువుతేది 16—5—66.

ప్రిన్సిపాల్,
ఆంధ్రా పాలిటెక్నిక్, కాకినాడ.

అస్త్రకము

సెంటిమీ పాంటుగుడ్డలు (1.25 మీటరు) క్లియరెన్స్‌అమ్మకముధర రు. 15/—కే ఇవ్వబడును. రెండు ప్యాంటుగుడ్డలు వివిధ రంగులలో రు. 25/— మూడు ప్యాంటు గుడ్డలు వివిధ లక్షణీయ రంగులలో రు. 35/— మాత్రమే. వి. పి. పి. వార్జీలు రు.2/- అదనం. ఈరోజే మీ ఆర్డర్లను పంపగోరడమైనది.
British Terylene Agency (APT Ajmeri Gate, Delhi-6.

ఇల్లు అమ్మకము

విజయవాడ కృష్ణలంక స్నానాలరేవు వీధిలో తూర్పు, దక్షిణాన విశాల వీధులుగల 542 చదరపు గజాల విస్తీర్ణంగల ఇల్లు, స్థలం రు. 32000 కుఅమ్మబడును.వివరములకు: తుడుపుగంటి కోదండ రామయ్య, కృష్ణలంక, విజయవాడ—2.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు వర్తకాభివృద్ధులకు తెలియజేయునది యేమనగా కొత్తగూడెం డివిజన్‌మొక్క విప్పు గింజల వేలము 1966 వ సంవత్సరముకొరకు గాను 28—4—1966 వ తేదీన గురువారం ఉదయము 11 గంటలకు డివిజన్ ఆటవీశాఖాధికారి సమక్షమున జరుగును.

(2) విప్పు గింజలు వేలము రేంజి వారిగ జరుగును. పూర్తి వివరములు విక్రయ కాలమందు తెల్పబడును.

(3) మిగతావివరములకు యింగ్లీషువేలము ప్రకటన చూడగోరడమైనది.

(యం శీతారామారావు)
అటవీశాఖాధికారి, కొత్తగూడెం డివిజన్.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలోని విద్యుచ్ఛక్తి వాడకందార్లకు నోటీసు

మాచ్‌ఖండ్‌పవర్‌హౌస్‌వద్ద నీటిఎద్దడి వివరితమైనందున శ్రీకాకుళం, విశాఖపట్నం, మరియుతూర్పుగోదావరి జిల్లాలలో ఈ క్రింది ప్రాంతములలో సరఫరాచేయుచున్న పవర్‌ను వెంటనే తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడినదని తెలియజేయుటకు చింతించుచున్నాము.

షెడ్యూలు 1 లో చూపబడిన ప్రాంతములు తప్ప యీ ప్రాంతంలోని గ్రామము లన్నింటికి 12 మరియు 22 గంటలమధ్య ప్రతిదినము పవర్‌సప్లయి వుండదు.

షెడ్యూల—I

శ్రీకాకుళం జిల్లా: శ్రీకాకుళం, గరివిడి, ఆమదాలవలస, బొబ్బిలి, పార్వతీపురం, పెక్కలి, ఇచ్ఛాపురం మరియు సోంపేట.

విశాఖపట్నం జిల్లా: విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, చోడవరం, వేపగుంట, ఎల్లమంచిలి.

తూర్పు గోదావరి జిల్లా: తుని, రాజమండ్రి, కాకినాడ, పామర్రుకోట, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, అమలాపురం మరియు పిఠాపురం.

పై షెడ్యూలు (1)లో తెలిపిన వాడుకదార్లందరికి అత్యవసర సర్వీసులు మినహా రోజూ 7 గంటలనుండి 9 గంటలవరకు పవరు సరఫరా ఉండదు.

9 గంటలు 12 గంటలమధ్య ప్రొడెక్షన్ ఇండస్ట్రీస్ లేనిముఖ్యమైన హెచ్.టి. వాడుకదార్లు ఆ సమయమున సాధారణ శక్తికి అంతరాయము కలుగకుండునట్లు కనీసఅవసరమునుబట్టి విద్యుత్తును వాడుకొనవలెను.

పవర్ పరిస్థితి సమీక్షలో వున్నది. ఇంకను క్షీణించిన మరికొంత కోత విధింపబడుటకు అవకాశము కలదు.

విద్యుచ్ఛక్తి వాడుకదారులందర పై తెలిపిన విషయమును పవర్ లభించగల సమయమును గుర్తించుకొని ఈ విషయంలో తమ పూర్తి సహకారమును లిరిగి వర్తములు పడి పవరు సప్లయి నిర్బన్ధమగునంతవరకు అందించగలరని మా విన్నపము.

(సం) టి. ఎల్. స్వాని.
సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆపరేషన్)
విశాఖపట్నం.

నాగ సమస్యపై మంతనాల అనంతరం స్కాట్ పై చర్య

స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నాగసమస్యను అంతర్జాతీయం చేయడానికి ప్రయత్నిస్తున్న రెవరెండ్ మైఖేల్ స్కాట్ పై తీసుకోదగు చర్యల గురించి, నాగవిద్రోహుల నాయకులతో ప్రస్తుతం జరుగుతున్న చర్చల అనంతరం ప్రభుత్వం పరిశీలించగలదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

మైకేల్‌స్కాట్ ప్రయత్నాలపట్ల లోక్‌సభ నేడు తన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

రెవరెండ్ స్కాట్ నాగ సమస్యపై బహిష్కృతరాజ్యసమితికి వ్రాసిన లేఖను గురించి నాగ విద్రోహులు బర్మా భూభాగంలోనికి రానీయనందుకు బర్మాప్రభుత్వానికి తెలిపిన నిరసన గురించి సభ్యులు ప్రస్తావించారు.

నాగ సమస్యపై రెవరెండ్‌స్కాట్ భారత వ్యతిరేక వైఖరిని, పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నందువల్ల ఆయనను దేశంనుంచి బహిష్కరించాలని కోపోద్రిక్తులైన పలువురు సభ్యులు గట్టిగా కోరారు.

నాగభూమిపై బహిష్కృతరాజ్యసమితి హక్కును భారతప్రభుత్వం గుర్తించలేదని, ఈ విషయాన్ని వారికి స్పష్టంచేశామని శ్రీ స్వరణ్ సింగ్ తెలిపారు.

రెవరెండ్ స్కాట్ లేఖపై సమితిగాని, బర్మా ప్రభుత్వంగాని ఎలాంటి చర్యను తీసుకోలేదని, స్కాట్ చర్య బర్మా ప్రభుత్వానికి ఇష్టం లేదని ఆయన అన్నారు.

అందువల్ల ఇందులో ప్రమాదమేమీలేదని ఆయన చెప్పారు. బర్మాప్రభుత్వం అవలంబించిన విస్పష్టమైన, మైత్రీపూర్వకమైన వైఖరివల్ల, హానిచేయడంలోరెవరెండ్‌స్కాట్‌కు గల స్థైర్యమును దుర్బలంచేయడం జరిగిందని, ఆయన వివరించారు.

నాగ సమస్యను అంతర్జాతీయ సమస్యగా రూపొందించడానికి రెవరెండ్‌స్కాట్ చేస్తున్న ప్రయత్నాలను గురించి శ్రీ హెచ్.సి. మాథుర్ ప్రభృతులు స్వల్ప వ్యవధి ప్రశ్నద్వారా సభలో మరొకసారి ప్రస్తావించారు.

కప్పెంపు దోరణిలో ఉన్న వైఖరి లక్ష్యాన్ని గురించి శ్రీ మాథుర్ అడిగారు.

రెవరెండ్‌స్కాట్ చర్యకు, శాంతిసాధన సంఘం సభ్యునిగా ఆయనకగల హోదాకు ఎలా పొసగగలదనికూడా శ్రీ మాథుర్ ప్రశ్నించారు.

సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ, స్కాట్ వ్రాసిన లేఖను గురించి ప్రభుత్వానికి తెలుసునని, అయితే నాగ సమస్య అంతరంగికమైనందువల్ల స్కాట్ వైఖరి లక్ష్యమేమిటో తెలియదని, ఏదైనా ఆ సమస్యను అంతర్జాతీయం చేయడానికి ప్రభుత్వం అనుమతించబోదని చెప్పారు.

ఒక పక్షం అభిప్రాయాన్ని శ్రీ స్కాట్ ప్రకటించడం పక్షపాతంగా కన్పిస్తోందని, ప్రభుత్వం దానినిఆమోదించదనిఆయనఅన్నారు

'స్కాట్ చర్య జాతీయ వ్యతిరేకమైనదని కాదా ? ఇందుకు ఆయన ఏమి సమాధానమియగలరు'?అని శ్రీ మాథుర్ ప్రశ్నించారు.

శ్రీ దినేష్‌సింగ్ జవాబిస్తూ ఈ విషయాన్ని స్కాట్ దృష్టికి తీసుకొనివచ్చామని ప్రభుత్వం అనుమతిని తెలియజేశామని చెప్పారు.

—o—

5.4 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—ఈ ఏడాది 5.4 లక్షల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనవున్నట్లు ఆహార శాఖలో మంత్రి శ్రీ పి. గోవింద మీనన్ నేడు లోక్ సభలో తెలిపారు.

గోదావరి ఆనకట్ట

(1వ పేజీ తరువాయి)

పులోగతిని సాధించామని చెప్పారు.

1966 మార్చి నెలాఖరు నాటికి 20 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాన్ని కల్గించడానికి ఏర్పాట్లు జరిగాయని, జూన్‌లో నీటి పారుదల పనులు ఆరంభమై వస్తుండ మరొక పది లక్షల ఎకరాలకు సౌకర్యం కలుగగలదని ఆయన తెలిపారు.

ఏప్రిల్, మే నెలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఆరు లక్షల ఎకరాలు, మహానది, కోసీ ప్రాజెక్టుల క్రింద వాలుగు లక్షల ఎకరాలు సాగులోనికి వస్తాయని ఆయన చెప్పడించారు.

1966 మార్చితో ముగిసిన సంవత్సరం కాలంలో విద్యుదుత్పాదక శక్తి మరొక 20 లక్షల కిలోవాట్లు పెరిగినదని, ఈ నెలాఖరు, వచ్చే నెలలోను అయిదు లక్షల కిలోవాట్లు శక్తి సమకూరగలదని ఆయన అన్నారు.

ఇటీవల పోరాటం సమయంలో పాకిస్తాన్ మన సరకులను స్వాధీనం చేసుకొనడంతో తాల్చేరు, ఎగువ సీలేరు బహుళ విద్యుదుత్పాదక పథకాల పని నిలచిపోయినదని అయనచెప్పారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో తప్ప, ఇతర రాష్ట్రాలలో నాగార్జున ప్రణాళిక కాలంలో పెద్ద ప్రాజెక్టులను చేపట్టబోమని ఆయన అన్నారు.

మొదట ప్రణాళికలో 502 నీటి పారుదల ప్రాజెక్టులను చేబట్టామని, ఇందులో 300 ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయిందని, మిగిలిన వాటిని పూర్తి చేయడానికి వేయికోట్ల రూపాయలు అవసరమని ఆయన తెలిపారు

వనరులు లేనందువల్ల 1966—67 లో 120 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించామని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ వద్ద నెహ్రూ శాస్త్రి విగ్రహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12:—నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిపిన పూర్వ ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహాలను కుడికాలువ ప్రారంభములోను, ద్వితీయ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహాన్ని కృష్ణానది ఎడమ కాలువ దగ్గర నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ పత్రికా విలేకరులకు చెప్పారు.

పేరూ విధానంపై విస్పష్ట ప్రకటన

ప్రభుత్వానికి అఖిల భారత ముస్లిం మషావరాత్ విజ్ఞప్తి

మొరాదాబాద్, ఏప్రిల్ 11 : ఉర్దూ విషయంలో ప్రభుత్వ విధానంపై అసంతృప్తిని ప్రకటన వెలువడాలనీ, లక్షణ నిబంధనను రద్దుచేయాలనీ, రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన అఖిలభారత ముస్లిం మషావరాత్ ప్రాంతీయ సమావేశం కోరింది.

హిందువులకు, ముస్లింలకు మధ్య సమరసమైన, సుహృద్భావపూర్వకమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు, ముస్లింల హక్కులను సంస్కృతిని పరిరక్షించేందుకు, ముస్లింలకు ఆర్థిక సమానత్వాన్ని కల్గించేందుకు జరిగిన ఈ సమావేశం నిన్న ముగిసింది.

ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్ ఢిల్లీలలో ఉర్దూను రెండవ భాషగా గుర్తించాలని సమావేశం తన తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

అలీఘర్ విశ్వవిద్యాలయం అవతరించి పోలీసులను వెంటనే తొలగించాలనీ, గత సంవత్సరం జరిగిన సంఘటనల సందర్భంగా విద్యార్థులపై ప్రారంభించబడిన దర్యాప్తులన్నింటినీ వెంటనే నిలిపివేయాలనీ సమావేశం కోరింది.

శ్రీ నిజలింగప్పకు కోర్ట్కార్ లేఖ

బెంగుళూరు, ఏప్రిల్ 11—గోవాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ్ కాకోర్కార్ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు ఒక లేఖ వ్రాస్తూ తాను త్వరలోఆయనను కలుసుకొనవున్నట్టు తెలిపారు.

తాను అధ్యక్షం కావడం వల్ల కలిగిన ఇబ్బంది పట్ల ఆయన వివరాన్ని కూడా వ్యక్తం చేశారు. త్వరగా తిరిగిరావలసిందిగా తాను శ్రీ కాకోర్కార్‌కు సమాధానం పంపినట్టుశ్రీ నిజలింగప్ప నేడు పత్రికల వారికి తెలియజేశారు.

మహారాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షాల వాకౌట్

బొంబాయి, ఏప్రిల్ 11 : బొంబాయి ఉత్తరంగా 30 మైళ్ల దూరంలో ఉన్న ఉల్లాస్ నగర్‌లో పరిస్థితిపై ప్రభుత్వం ప్రకటన అసంతృప్తికరంగా ఉన్నందుకు నిరసనగా మహారాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్ష సభ్యులంతా నేడు వాకౌట్ జరిపారు.

భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి

లోక్ సభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : దేశంలోని పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులను కేంద్రం తీసుకుని, వానికి తగిన పెట్టుబడి పెట్టాలని నేడు లోక్ సభలో ఇరిగేషన్ వద్దుపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు పెక్కుమంది సూచించారు.

పెక్కు అంతర్ రాష్ట్ర సమస్యలను గురించి కూడా ప్రస్తావన జరిగింది.

మధ్యప్రదేశ్ జనసంఘ సభ్యుడు శ్రీ ఆర్. వి. బడు ప్రసంగిస్తూ నర్మదా లోయాభివృద్ధికి ఖోస్లా కమిషన్ అందజేసిన నివేదికను విమర్శించారు. ఈయన వాదనను గుజరాత్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జస్వంతమెహతా ఖండించారు.

నర్మదా ప్రాజెక్టు జాతీయమైనదని, దానిని జాతీయ సమస్యగా పరిగణించి నిర్మించాలన్నారు.

శ్రీ సి. ఆర్. బసప్ప (మైసూరు—కాంగ్రెసు) ఎగువ కృష్ణా ప్రాజెక్టుతో సహా పెద్ద ప్రాజెక్టులను కేంద్రం నిర్మించాలన్నారు. కేంద్రం సహాయ 8—10 కోట్లు ప్రత్యేకంగా కేటాయించి దేశంలో ఇరిగేషన్ పనులను ఇప్పుడున్న నూటికి 8 శాతం నుంచి 20.22 శాతం వరకు పెంచాలన్నారు. టేబ్యులేషన్ అవసరం లేకుండా కృష్ణా—గోదావరి నదీ జలాల వివాదంలో రాజీని సాధించాలని కోరారు. 1924లో జరిగిన కావేరినదీ జలాల ఒడంబడికను కూడా పునః పరిశీలించాలన్నారు.

శ్రీ ఎస్. ఎస్. ద్వివేది (పి. ఎస్. పి—ఒరిస్సా) పెద్ద ప్రాజెక్టులను కేంద్రం నిర్మించాలన్నారు. నీటితీరువ రేట్లు హెచ్చుగా ఉంటున్నందున అందుబాటులో ఉన్న ఇరిగేషన్ వనరులు వినియోగంలోకి రావడంలేదన్నారు.

శ్రీమతి ఎస్. లక్ష్మీబాయ్ (కాంగ్రెసు—ఆంధ్ర) నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాల వల్ల సవతి తల్లి ప్రేమమూపుతున్నారని ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం బడ్జెట్‌లో చేస్తున్న కేటాయింపులు దేశంలో వ్యవసాయాభివృద్ధికి తగ్గటుగా లేవని, సాగులో ఉన్న 28 కోట్ల ఎకరాల భూమిలో 36 శాతం భూమికి మాత్రమే నీటి పారుదల వసతులు కలవని అన్నారు

నాగార్జున సాగర్ డామ్ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో జరుగుతున్న ఆలస్యాన్ని ఆమె విమర్శిస్తూ, దీనివల్ల ఆ ప్రాజెక్టు ఖర్చులు పెరిగిపోవన్నారు.

శ్రీ ఆర్. జి. టూబే (కాంగ్రెసు—మైసూరు) నాగార్జున సాగర్‌వంటి భారీ నీటి పారుదల పథకాల పన్నిటినీ కేంద్రం తీసుకోవాలన్నారు. చిన్నకాల్వ ఉత్పత్తి బహులుగా ట్రాక్టర్లు బుల్‌డోజర్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ఆయన కేంద్రాన్ని కోరారు.

శ్రీ కాశీరాం గుప్త (ఇండిపెండెంట్—రాజస్థాన్) చంబల్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ విషయాలను పరిశీలించేందుకు ఒక దర్యాప్తు సంఘాన్ని వేయాలని కోరారు.

విద్యుదుత్పాదక ప్రాజెక్టు లన్నిటినీ కేంద్రం తీసుకోవలసి, అప్పుడే అఖిలభారత గ్రిడ్ ఏర్పాటు చేసే పీలు ఉంటుందని అన్నారు.

శ్రీ జాదవ్‌సింగ్ సిద్ధాంతి (ఇండిపెండెంట్— పంజాబ్) గ్రామాలకు ఇతోధికంగా విద్యుచ్ఛక్తిని చౌక ధరలకు సరఫరా చెయ్యాలని సూచించారు.

శ్రీయుతులు ఎస్. కందప్పన్, సుబోధ్ హన్స్‌దా, శివనారాయన్ కూడా ప్రసంగించారు.

—o—

టెలిగ్రాఫ్ వైరు దొంగతనం

వీరవల్లి వద్ద నలుగురి అరెస్టు

విజయవాడ, ఏప్రిల్ 12 : విజయవాడ—కలకత్తా రైలుమార్గంలో టెలిగ్రాఫ్ వైరు దొంగిలింపబడిపోతున్న 4 గురిని విప్పు ఉదయం 5 గంటలకు వీరవల్లి సమీపంలో పోలీసు అధికారులు అరెస్టు చేశారు. సుమారు రెండువేల రూపాయలు ఖరీదు చేసే 9 పెద్ద మట్టల రాగి టెలిగ్రాఫ్ వైరును ఒక టాక్సీ కారులో వేసుకొని వెళుతూ కారు ఆక్సిల్ విడిపోయి బాగుచేసుకొంటుండగా వారిని పోలీసు వారు పట్టుకొని ఆ వైరు స్వాధీనం చేసుకున్నారు. కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేయబడిన నలుగురిలో కారుడ్రయివరు కూడా ఉన్నారు.

తాలూకా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. సీతారామయ్య పర్యవేక్షణలో స్పెషల్ డ్యూటీ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ టి. సాంబిరెడ్డి వీరవల్లి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వి. రమణరావు దర్యాప్తు చేస్తున్నారు.

—o—

లారీ ప్రమాదంలో ఇద్దరు మరణం

విజయపురిలో దుర్ఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12 : విజయపురిలో ఈ 9వ తేదీన లారీ ప్రమాదం సంభవించి ఇద్దరు వ్యక్తులు మరణించారని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెల్పుతోంది.

ఎదురు బదురుగా వస్తున్న రెండు లారీలు విజయపురి (ఉత్తరం) వద్ద ఢీకొన్నందున ఈ ప్రమాదం సంభవించింది. ఇద్దరు కార్మికులకు బలమైన గాయాలు తగిలాయి.

ప్రమాదం సంభవించిన చోటుకు వెంటనే అంబులెన్స్ వెళ్లింది. గాయపడిన కార్మికుల నిద్దరిని ఆస్పత్రికి తీసుకు వెడుతుండగా, వారిలో ఒకరు వారిలో మరణించాడు. మరొకరు ఆస్పత్రిలో మరణించాడు.

విశాఖఉక్కుఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి విశ్వాసం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12 :

విశాఖపట్నంలో మనం అనుకున్న ప్రకారం ఉక్కుకర్మాగారం రాగలదనే నా దృఢవిశ్వాసం ఎంతమాత్రం చలించలేదు. మనం శ్రమపడియైనా అశలోపుండడానికి అని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి యూరేలో క్కడ అన్నారు.

"గోదావరిబరాజు నిర్మాణ విషయమై రాష్ట్రప్రభుత్వం శ్రద్ధగానే వున్నది. ఆ విషయంపై రైతులందరూ మెత్తాల పనికి ఒక శాసనం అవసరమని అభిప్రాయం వున్నది. ఈ విషయమై గూడా త్వరలోనే చర్యలు తీసుకోగలము.

"రామగుండంలో మేగ్నాంబాసే విద్యుదుత్పత్తి కర్మాగార నిర్మాణ పనులుంటే లేదో ఇంకా నిశ్చయంగా చెప్పగలస్థితిలో లేము. కొత్తగూడెంలో విద్యుదుత్పత్తి పెంచే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొనసాగిస్తున్నాము.

"దేశంలో అత్యవసరపరిస్థితి పూర్తిగా పోయిందని చెప్పలేకుండా. డిక్లేరేషన్లు ఇంకా విడుదలచేసే కార్యక్రమం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

"రాయలసీమలో ఆహారధాన్యాల వంటిణి సక్రమంగా జరిగించే ఏర్పాట్లు చేస్తాము. ఏ జిల్లాకు వెంటనే ఎంత పరుకు పంపాలనే రేషనింగ్ అంతా నిర్ధారిస్తాము.

"రిజిస్ట్రేషన్ వ్యవస్థ సరిగ్గా మార్చాలని చూస్తున్నాము. వీలైతే భూతప్రభుత్వం, లేకపోతే అల్టిస్ వారు దీన్ని డిసేటు చూడాలని ప్రతిపక్ష నాయకులు సూచించారు. భూతప్రభుత్వం అంగీకరించే సూచన అంతగా లేదు. గనుక అల్టిస్ వారికి ఈ వ్యవస్థనిచ్చే సంగతి ఆలోచిస్తున్నాము.

కొత్త మార్గాలలో విమానాలు

సంజీవరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 : కొత్త విమాన మార్గాలను అవి అర్థికంగా లాభసాటి అయినప్పుడే ప్రవేశపెట్టే విధానం ప్రస్తుతం ఉన్నప్పటికి కొత్త సర్వీసుల ప్రారంభ విషయం యోచించ గలమని, రవాణా, విమాన యాన శాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డి లోక్ సభలో శ్రీ భిభూతిమిశ్రాకు సమాధానం యిచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి యిలా అన్నారు : "ఒక రాష్ట్రం ఏర్పడిన ఒక కొత్త మార్గంలో మరీ అంతగా విమాన సర్వీసు కావాలి అని కోరుకుంటే, అది ఏర్పాటు చేయడం వల్ల ఏర్‌లైన్స్ సంస్థకు రాగల నష్టాలనికి పరిహారం యివ్వ సిద్ధంగా ఉంటే ఏర్‌లైన్స్ సంస్థ ఆ సర్వీసును ఏర్పాటు చేయగలదు."

అయితే శ్రీయుతులు ఎస్. జి. రంగా, హెచ్. సి. మాథుర్‌లు మంత్రి విధానం మీద చేసిన ప్రకటనను సవాల్ చేశారు. ప్రభుత్వం ఆర్థికంగా లాభసాటి కాకపోయినా కొన్ని ముఖ్యమైన మార్గాలను ప్రభుత్వం ప్రవేశపెడతామని హామీ యివ్వారా ? లేదా అని వారడిగారు. అంతేకాదు ఒక కోటి రూపాయలను అట్టి ఏర్పాట్లవల్ల కలిగే నష్టాల భర్తీకి కేటాయించారా ? లేదా అని కూడా ఆ సభ్యులు ప్రశ్నించారు.

అందుమీదట శ్రీ రెడ్డి తాము పరిస్థితులను పరిశీలించి యీ సూచనలను యోచించగలమని చెప్పారు.

నేపాలకు భారత్ ఆర్థిక సహాయం

వ్యవసాయాభివృద్ధి పరిశీలిస్తామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

చతుర్థ ప్రణాళికను రూపొందించడంలో భారత నేపాల్ ఆర్థిక సహకార అవసరాలను పరిశీలించగలమని నేపాల్ మంత్రి మండలి ఉపాధ్యక్షుడు శ్రీ సూర్య బహదూర్ థాపాకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు హామీ యిచ్చినట్లు తెలుస్తోంది

వీరుభయులూ తమ చర్చలను నేటి ఉదయం కొనసాగిస్తూండగా శ్రీమతి గాంధి పై విధంగా హామీయిచ్చారు.

నేపాల్ కొత్త ప్రణాళికాకాలంలో వ్యవసాయం, రవాణాల అభివృద్ధికి వీలుగా ఎక్కువ ధనసహాయం చేయవలసిందని ప్రధాన మంత్రి శ్రీ థాపా కోరినట్లునకూడా తెలుస్తోంది.

నేపాల్ అభివృద్ధిపట్ల,శ్రేయస్సుపట్ల భారతదేశం ఎంతో ఆసక్తితో ఉన్నదని శ్రీ థాపాకు శ్రీమతి గాంధి తెలియజేశారు. తమ దేశానికి సంబంధించిన నాలుగవ ప్రణాళిక ఖరారు దశలో ఉన్నదనీ, భారత—నేపాల్ ఆర్థిక సహకారానికి సంబంధించిన వివిధ విషయాలను పరిశీలించగలమనీ శ్రీమతి గాంధి చెప్పినటు తెలిసింది.

నేడు వీరు సలభై నిముషాలపాటు సంప్రదింపులు జరిపారు. నేటితో ఉభయ ప్రధానుల చర్చలు పూర్తి అయ్యాయి. గురువారం నాడు సంయుక్త ప్రకటన వెలువడుతుందని భావించబడుతోంది.

ఇటీవల తమ విదేశ పర్యటన అనుభవాలను శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ థాపా అభ్యర్థనపై వివరించారని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

భారతదేశ ఇబ్బందులను అయా దేశాలు

(మిగతా 5 వ పేజీలో)

నేపాల్ పథకానికి ఇందిరాగాంధీ విందు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11—ఇతర విషయాలతోపాటు నేపాల్ భారత్ ప్రజల ఆర్థిక ప్రగతికి ఉభయ దేశాలు సహకరించాలని నిశ్చయం చేసుకున్నట్లు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్ ప్రధాని శ్రీ థాపాకు విందు చేసిన సందర్భంలో ఉద్ఘాటించారు.

శ్రీమతి ఇందిరాగాంధి, భారత నేపాల్ లు రెండూ మరితం పరస్పర అవగాహనతో మసలి ఇరుగు పొరుగులుగా వుండాలని ఈ సందర్భంలో అభిలషించారు. శ్రీ సూర్యబహదూర్‌థాపా సమాధానమిస్తూ భారత్ నేపాల్ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలలో ఇస్తున్న తోడ్పాటుకు కృతజ్ఞత వెలిబుచ్చారు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : కుటుంబ నియంత్రణకు సాధ్యమైన ప్రణాళికలో అత్యంత ప్రాధాన్యత యివ్వడ మవుతుంది. దీనికిగాను ఆరోగ్యానికై కేటాయింపబడిన 949 కోట్ల మొత్తంలో 95 కోట్ల రూపాయలు కేటాయింపు ఉండగలదని తెలుస్తోంది.

కిరసనాయిలు క్లిష్టస్థితి

తగ్గే ఏర్పాటు: లోక్‌సభలో అలగేశన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : ఆయా రాష్

ఉత్తోద్యోగులపై జిల్లాలో అపఖ్యాతి

మండ్రి పౌర సన్మానసభలో పర్యాటక మంత్రి శ్రీరామానాయుడు సలహా

(స్వకీయ విలేఖరి)

మండ్రి, ఏప్రిల్ 11 : "ప్రజలు ఉద్యోగులతో తమకు యోగ్యత సంపన్నత క్రింది ఉద్యోగులకు ఆ డిపార్టుమెంటు పై ఉద్యోగాలకు ప్రమోషను ఇవ్వవలసి నా అభిప్రాయం. మునిసిపాలిటీ ఉద్యోగస్థులుగా పనిచేసిన వారిని మూడు కమీషనర్లుగా ప్రమోటుచేయడం కోరినది న్యాయమే. నేనట్టి ఆచారం కలుగ ప్రయత్నిస్తాను" అని రాష్ట్ర వ్యవహారాలమంత్రి శ్రీ నలమోతు రామానాయుడు, మొన్న పాయంత్రం మున్సిపల్ కార్యాలయం సిబ్బంది పక్షాన విజ్ఞప్తికి సమాధానమిస్తూ చెప్పారు. తమకువచ్చిన మంత్రులు శ్రీ చెంచురామయ్యగారు, శ్రీ తోట రామస్వామిగారలు పేట పౌరుల అభ్యర్థన మన్నించి— మీ ఊరుకు సందులను హరిజనవాడనూ పంచి ఆ పేట అభివృద్ధి పథకము అమలుజరుగుతూ ఉన్న జాప్యాన్ని గురించి వి. వెంకట్రావు, శ్రీ పోతాబత్తుల రావు సమర్పించిన విజ్ఞప్తి స్వీకరించుటనే పనిజరిగే చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మండ్రి నగర మంచినీటి సరఫరా పథకం నిర్మాణంలో ఉన్న రిజర్వాయరు పని తనిఖీ చేశారు. తాళ్ళ సూపరింటెండెంటు ఇంజనీర్ సంపట్ల వెంకటేశ్వరరావు మంత్రులకు దీనిక వివరాలు వివరించారు.

కార్యక్రమం పురపాలక సంఘ సమావేశ మందిరంలో జరిగిన సభకు, శాసనసభ్యుడు తోట సుబ్బారావు అధ్యక్షత వహించి పట్టణపురోగతి అభివృద్ధికి భీమవరంతో పాటు ఇప్పుడు మండ్రి అభివృద్ధి చేయవలసిన అవసరం గురించి ప్రసంగించారు. ఇతర తరగతి కమీషనర్లుగా మేనేజర్ ప్రమోషన్ కోరిక చాలా న్యాయమైనదేనన్నారు. అసలు ప్రభుత్వంలోనే ఏ డిపార్టుమెంటు కా డిపార్టుమెంటులో క్రింది సిబ్బందికి గెజిటెడ్ పోస్టులు వరకూ ప్రమోషన్‌పొందటం కోర్కెను వ్యక్తిగతంగా తా నామోదిస్తా మంటూ పురపాలక శాఖలో అమలుచేయ యత్నిస్తానన్నారు.

ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ బాధ్యతగుర్తెరిగి ప్రజాదరణపొందేటట్లు తమతమ నిత్య వృత్తి నిర్వర్తించి, తమకు ప్రతిష్టను పొందుపరుచుకోవాలన్నారు. తీసివేయబడ్డ కండక్టర్లను నియామకం పెద్ద కష్టమేమీకాదు. వేస్తామన్నారు.

గుమస్తాలు తమవద్దకువచ్చిన కాగితాలు సంవత్సరాలుకొద్దీ నిలిపిఉంచి ప్రజల బాధిస్తారనే అవళ్ళాలిపోవాలన్నారు.

శ్రీ అయ్యంగార్ వందనాలర్పించారు.

శ్రీ ఆర్. వెంకటసుబ్బయ్య మృతి

విజయవాడ, ఏప్రిల్ 12 : ఇటీవల కొంతకాలంనుండి అనారోగ్యముగావున్న విజయవాడ పిక్చర్స్ సేనేజర్ శ్రీ ఆర్. వెంకటసుబ్బయ్యగారు నేటి ఉదయం కాలధర్మం చెందారు. వీరికి భార్యామాత్రం వున్నారు.

పంచాయతీ తీరు బియ్యం డిపోలు

జిల్లా సప్లయి అధికారిచే కొత్త ఏర్పాటు

బందరు, ఏప్రిల్ 10 : కృష్ణాజిల్లాలోని ప్రతి పంచాయితీలోను కనీసం ఒక చిల్లర విక్రయదారును ఒక రైసుమిల్లుకు "లింకు" చేయాలని ఆర్.డి.ఒ.లకు ఉత్తరువులు వెళ్లినవని, వారు ఈ విషయమై తగు చర్యలు తీసుకున్నారని జిల్లా సప్లయిల ఆఫీసరు శ్రీ ఎస్. బాలాజీసింగ్ జిల్లాపరిషత్తు వర్షసభ్య సమావేశానికి అందజేసిన నివేదికలో వివరించారు.

దుర్భిక్షానికి గురి అయిన ప్రాంతాలలో రైసుమిల్లులలోని నిల్వలు మాటికి మారుపాళ్ళు స్థానికంగా వాడకానికి అందజేస్తూ జిల్లా కలెక్టరు ఉత్తరువులు జారీచేశారని, ఈ మిల్లులనుంచి ఇతరత్రా ఎగుమతులు జరగలేదని కూడా ఆయన తెలియజేశారు.

విజయవాడ పురపాలక సంఘంలో 325 డిపోలు, బందరులో 99 డిపోలు పనిచేస్తున్నవని, చక్కెర కార్డులమీద గోధుమలు, గోధుమ పదార్థాలు, పెసరపప్పు సప్లయి జరుగుతున్నదని, మొత్తంమీద జిల్లాలో ఆహార పరిస్థితి సంతృప్తికరంగా ఉందని కూడా ఈ నివేదిక తెలియజేస్తున్నది.

1966మొదటిమూడునెలలలోనుజిల్లాలో మొదటి పంటనుంచి 131 వేల టనుల బియ్యం కేంద్ర ఆహార సంస్థవారికి అందజేశారు. వీరికి సప్లయికి వాగ్దానంచేసిన కోటా 176 వేల టన్నులని ఏప్రిల్‌నెలలో27,000 టనులు జెలవరి చేయదలచారు. ఏప్రిల్ 15వ తేదీకి మిల్లులలో నిల్వ 72,200 టనులుగా ఉందనికూడా ఈ నివేదిక తెలుపుతున్నది.

—:o:—

నరసాపురంలో క్రైస్తవ దినోత్సవాలు

నరసాపురం, ఏప్రిల్ 10 : ఆంధ్ర సెక్షన్ "సెవెన్త్"డే ఎడ్వెంటిస్ట్స్" సర్వోత్సవాలు 6వ తేదీనుండి 9వ తేదీవరకు సీతారామపురం మందలి ఎస్.డి.ఎ. హైస్కూలు ఆవరణలో నైభవముగా జరిగాయి. పరిశుద్ధమైన వాతావరణంలో విశాలముగా నిర్మింపబడిన పందిళ్లయందు శోభాయమానంగా అలంకరింపబడిన వేదికపై పలువురు క్రీస్తుప్రభువు వాక్యాలు, సువార్తలు పఠికారు. ఆంధ్రదేశం అన్నివైపుల నుండి ప్రతినిధులు ప్రథమంలోనే సుమారు రెండువేలమంది విచ్చేశారు. పాటశాల అవరణలోగల భవనాలలో ప్రతినిధులకువసతిసౌకర్యాలు ఏర్పాటుచేయబడ్డాయి.

అధ్యక్షుడు శ్రీ విలియం ఎం. మౌజెస్ వుత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ 1915 నుండి సెవెన్త్‌డే ఎడ్వాంటిస్ట్సు కార్యకలాపాలు క్రమాలంకృతంగా వివరించారు. ఇప్పటికి 24 ప్రాథమిక పాటశాలలు, నరసాపురంలో ఒక ఉన్నత పాటశాల సికింద్రాబాదు, విశాఖపట్టణం నగరాలలో రెండు ఇంగ్లీషు మీడియం పాటశాలలు, నూజివీడులో 300 రోగులు ఉండి వైద్యసహాయము పొందుటకు వీలైన హాస్పిటలు నిర్వహింపబడుచున్నయని తెలియజేశారు. 1915 నుంచి 65 గల చరిత్రను వివరిస్తూ స్వర్ణోత్సవ సంచిక విడుదలచేశారు.

ఉత్సవాలు జయప్రదంగాను ప్రశాంతంగాను, జరుగవలసిందిగా పాశ్చాత్య దేశాలనుండి వచ్చిన సందేశాలు, 'టెప్' రికార్డులు ప్రతినిధులకు వీనులవిందుచేశాయి.

దూరప్రాంతాలనుండి విచ్చేసిన ప్రతినిధుల సమావేశాలు, ప్రార్థనలు, ప్రతిరోజూ ఉదయం సాయంకాలం జరిగాయి.

శ్రీయుతులు ఆర్.ఎస్. లోరీ, ఎ.జి. జాన్‌సన్, బి.ఆర్. థామస్, శ్రీమతి బెర్గ్‌గారలుకూడ ఉత్సవాలకు హాజరయారు. (స్వ.వి.)

ఒంగోలులో పారిశ్రామిక శిక్షణ పాఠశాల ఏర్పాటు

జిల్లాపరిషత్ అధ్యక్షుని ప్రకటన

(స్వకీయ విలేఖరి) ఒంగోలు, ఏప్రిల్ 12 :

ఒంగోలులో పారిశ్రామిక శిక్షణ పాఠశాల నెలకొల్పడానికి ఇదివరకే నిర్ణయం జరిగింది. బహుశా వచ్చే విద్యాసంవత్సరంనుంచి పాఠశాల ప్రారంభం బడుతుందని గుంటూరు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఇక్కడ చెల్లడించారు.

ఇక్కడ స్వల్పదాయవర్గాలవారి వసతి వాడకు ఇటీవల శ్రీ వాగ్దేవరావు ప్రారంభోత్సవంచేస్తూ, పారిశ్రామిక పాటశాల ఏర్పాటు చేయడంవల్ల ఈ ప్రాంతవారికి సాంకేతికశిక్షణపొందే అవకాశం ఏర్పడగలదన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రొండా వారపరెడ్డి అధ్యక్షతవహించారు. ఒంగోలు పురపాలకసంఘం ప్రత్యేకాధికారి శ్రీ కె. రామనాథం స్వాగతం చెప్పారు.

శ్రీ రామనాథం జిల్లాపరిషత్తు అధ్యక్షుడికి విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ, ఒంగోలులో పారిశ్రామిక పాటశాల నెలకొల్పాలనే తమ విజ్ఞప్తిని పునరుద్ఘాటించారు. విద్యార్థులు ప్రజల సౌకర్యార్థం పట్టణము చుట్టుప్రక్కల నాల్గుమైళ్లవరకు సీటీబస్సులు ఏర్పాటు చేయాలని అర్థించారు. కొత్తపట్నం రోడ్డు అభివృద్ధి చేయాలనీ, కొత్తపట్నంరేవును యాత్రిక కేంద్రంగా చేయాలని కోరారు.

పురపాలకసంఘం పథకాలను ఎట్టి జాప్యాలు లేకుండా అమలు చేసేందుకు తోడ్పడవలసిందని శ్రీ రామనాథం జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వారపరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

(శ్రీ వారపరెడ్డి వందనమార్పణ చేస్తూ, ఒంగోలులో వచ్చే విద్యాసంవత్సరం నుంచి పారిశ్రామిక శిక్షణ పాటశాల ఏర్పాటు అయ్యేటట్టు చర్యలు తీసుకోవలసిందిగా పురపాలక అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు.

ఒంగోలు తాలూకా కొత్తపట్నంలో ఇంగ్లీషు బోధనభాషగా రెసిడెన్షియల్ పాటశాల ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని శ్రీ వారపరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ పి. రామకృష్ణ తేనీటివందు చేశారు. శ్రీ కె. రామనాథం వందనసమర్పణ చేశారు.

తిరుమాలిలో అగ్నిప్రమాదం

41 ఇళ్ళు పరశురామప్రీతి

బిరుగంపర్తి, ఏప్రియల్ 12 : శంఖవరం పంచాయితీసమితి తిరుమాలి గ్రామములో ఏప్రిల్ 6వ తేది బుధవారం ఉదయం 11 గంటలకు అగ్నిప్రమాదం సంభవించి, 41 గృహాలు పరశురామప్రీతి అయినవాయి. 74 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు. తిరుమాలి శ్రీ వెంకటా యువజన సంఘం అధ్యక్షుడు, శ్రీ యస్. మూలాస్వామి తమసంఘ సభ్యులతో ప్రమాదస్థలానికివెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు. వేసవి పారిశ్రామిక సంఘంవారు అన్నపానీయాలు చేయించారు. పెద్దాపురం డివ్యూటీ కలెక్టర్ శ్రీ కె. సత్యనారాయణ, ప్రతిపాడు డివ్యూటీ తహశీల్దార్ శ్రీ జి. జె. సామ్యూల్, కవిపర్తి వెంకటరాఘవారావు (డివిజనల్ ఇన్‌స్పెక్టర్) అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించి, పునరావాస కల్పనానిమిత్తం ప్రయత్నిస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో సహకారోద్యమం

మంచి అభివృద్ధి సాధిస్తున్నట్లు వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 11 : కోస్తా జిల్లాలలో పరిపంట విస్తారంగాపండే పశ్చిమ గోదావరిజిల్లాలో సహకారసంపదలు అపారం. సహకారోద్యమం ఇక్కడ బాగా అభివృద్ధి సాధించింది. జిల్లాలో అన్నిరకాల సహకార సంస్థలు కలిపి 1480 వరకు వున్నాయి.

జిల్లా మార్కెటింగ్ సమస్యా ఎరువుల పంపిణీ చేయుచున్నది. అప్పుగా కూడా ఇస్తున్నది. తాడేపల్లిగూడెంలోని ఆధునిక బియ్యం మిల్లును నిర్వహిస్తున్నది. జిల్లా సహకార కేంద్రబ్యాంకు రాష్ట్రంలో చాలాకాలంనుంచి పురోగమిస్తున్న పెద్దబ్యాంకులలో ఒకటి. 1965 జూన్ 30తో అంతమయిన ఏడాదిలో సభ్యులకు రు. 253 లక్షల వరకు అప్పునిచ్చింది. ఇటీవల ఈ జిల్లాలో పెద్ద సహకార సంస్థల ఆధ్వర్యాన నిర్వహించే నిమిత్తం ఒక టన్ను బియ్యంమిల్లులు ఏడింటిని మంజూరు చేశారు.

ఏలూరు చేనేత కార్మికుల సంఘం 30 ఇండ్లు, ఒక ఆధునిక రంగుల ఫ్యాక్టరీ, రు. 1 లక్ష ఖర్చుతో నిర్మించింది. దుస్తుల్లనుతుత్వాత్మక తయారీకి ఒక ఫ్రెంలూం ఫ్యాక్టరీ,మేలురకం చీరెల ఉత్పత్తికి పిట్‌లూం ఫ్యాక్టరీ కూడా వున్నవి. ఉంగుటూరు పాస్టెటీ బాగా డిజైన్లు వేసిన దుప్పట్లను నేయుచున్నది. ఇవి రాష్ట్రములో పేరు సంపాదించాయి.

—:o:—

గుంటూరు జిల్లాలో ఎన్నికల నిధి

రూ. 3 లక్షల వసూలుకు కాంగ్రెస్ పార్టీ సంకల్పం

ఒంగోలు, ఏప్రిల్ 12 : వచ్చే సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెసు ఎన్నికల నిధికి గుంటూరుజిల్లాలో 3 లక్షల రూపాయలు వసూలు చేయడానికి సంకల్పించారు. గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రొండా వారపరెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు మేడూరి నాగేశ్వరరావు, శాసన సభ్యుడు శ్రీ జి. రామస్వామిరెడ్డి గారలు నిధి సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒంగోలు ప్రాంతంలో 50 వేల రూపాయలు వసూలుచేయాలని అంచనా. (స్వ.వి.)

సెకండరీ విద్యకు చట్టబద్ధమైన సంస్థలు

అమలాపురం సభలో సూచన

(స్వకీయ విలేఖరి) అమలాపురం, ఏప్రిల్ 12 :

సెకండరీ విద్యా నిర్వహణను చట్టబద్ధమైన మండలులకు అప్పగించాలని, ఇక్కడ జరిగిన తూర్పు గోదావరి జిల్లా టీచర్స్‌గిల్డ్ మహాసభలో సూచించారు.

తూర్పుగోదావరిజిల్లా టీచర్స్‌గిల్డ్, ప్రధానోపాధ్యాయుల సంఘం వార్షిక మహాసభలు 10వ తేదీన ఇక్కడ ప్రారంభమైనవి. శ్రీ ఎస్. రామభద్రరాజు (ఎం. ఎల్. ఎ.) జాతీయ పతాకం ఆవిష్కరించారు. అధ్యాపకసంఘం కార్యదర్శి శ్రీ కె. సచ్చిదానందరావు స్వాగతం చెప్పారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరమ్మ ప్రధానోపాధ్యాయుల మహాసభను ప్రారంభిస్తూ, దేశంలో ప్రస్తుతం విద్యావిధానంలో వచ్చిన మార్పులు గురించి ప్రస్తావించారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ జి. వి. బి. రామర్సు జమీందార్ హాస్టల్లుడుగా, ఉపాధ్యాయులపట్ల గౌరవం తగ్గుతున్నందుకు విచారం వ్యక్తపరిచారు. శ్రీ కె. సచ్చిదానందరావు (అమలాపురం ప్రధానోపాధ్యాయుడు) మాట్లాడుతూ, విద్యార్థులలో క్రమశిక్షణ రాహిత్యం గురించి ప్రస్తావించారు.

కార్యదర్శి శ్రీ వి. వి. వి. సత్యనారాయణ మూర్తి నివేదిక సమర్పించారు. సర్వశ్రీ ఎస్. రామభద్రరాజు (ఎం. ఎల్. ఎ.) సి.హెచ్. గంగిసెట్టి (ఎం. ఎల్. ఎ.), పి. వి. రామవాచార్య (జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు), ఎం. సుబ్బారాయుడు, బి. వై. సోమయాజులు, డి. ఎస్. సుబ్రహ్మణ్యం (ఏలూరు పి. ఆర్. ఆర్. కళాశాల ప్రిన్సిపల్), కె. ఎస్. శాస్త్రి (జిల్లా టీచర్స్‌గిల్డ్ అధ్యక్షుడు), కందుకూరి సూర్యనారాయణ (జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు) గారలు (ప్రసంగించారు. సెలెక్ట్ గ్రేడ్ జిల్లావిద్యాధికారిగా నియమింపబడినందుకు శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరదేవికి, జాతీయబహుమతిపొందిన శ్రీ కె. నరసింహారావు (ఎస్. బి. జి. ఆర్. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, రాజమండ్రి) గారలకు సన్మానపత్రాలు సమర్పించబడినవి. శ్రీ నరసింహారావు ఉపన్యసిస్తూ కృతజ్ఞత వ్యక్తపరిచారు.

కార్యదర్శి శ్రీ వి. వి. వి. సత్యనారాయణ మూర్తి వందనసమర్పణ చేశారు.

సాయంత్రం జరిగిన గిల్డ్‌మహాసభకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతవహించారు. శ్రీ కె. సచ్చిదానందరావు స్వాగతం చెప్పారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఎం. ఎల్. సి.) సభను ప్రారంభిస్తూ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విద్యా సంఘంవారు ఈ సమస్యలన్నిటినీ పరిశీలిస్తున్నందుకు శ్రీ శ్రీరామమూర్తి హర్షం వెలిబుచ్చారు. పాటశాలలను జిల్లాపరిషత్తులు, సమితుల అధ్వర్యంనుంచి తీసివేయాలని ఆయన అభిప్రాయం వ్యక్తపరిచారు. 7 వర్ష సమగ్ర పాఠ్యప్రణాళికను ఆయన ప్రశంసించారు. కళాశాలలలో కూడా మాతృభాషలోనే విద్యాబోధన జరపాలని శ్రీ శ్రీరామమూర్తి అర్థించారు.

కార్యదర్శి శ్రీ వి. వెంకట్రావు నివేదిక సమర్పించారు. గిల్డ్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ, విద్యావిధానలో తడవలవడకు ప్రయోగాలు జరుగుతున్నాయన్నారు. వింగు, గ్రాట్యుయిటీ మంజూరు చేయడంలో జిల్లాపరిషత్తులు జాప్యం చేస్తున్నందుకు విచారం వెలిబుచ్చారు.

సర్వశ్రీ సి.వి.వి. గంగిసెట్టి (ఎం. ఎల్.ఎ.) కె. కృష్ణమూర్తి (జిల్లాపరిషత్తు కార్యదర్శి), బి. పార్వతీశం, బి. వై. సోమయాజులు, ఎం. వి. మబ్బారాయుడు, జి. వి. సుబ్బారావుగారలు ప్రసంగించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. రామకృష్ణయ్య మాట్లాడుతూ, పాటశాలలు జిల్లాపరిషత్తుల ఆజమాయిషీనుంచి తొలగించవలసిందిగా రాష్ట్రమంతటా ఉపాధ్యాయులు ఉద్యమించవలసిన అవసరం కలదని శ్రీ నారపరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ పి. రామకృష్ణ తేనీటివందు చేశారు. శ్రీ కె. రామనాథం వందనసమర్పణ చేశారు.

సెంట్రల్ డెల్టాలో రెండవపంటకు నీరు

పి. డబ్ల్యు. డి. అధికారులకు విజ్ఞప్తి

అమలాపురం, ఏప్రిల్ 12 : అమలాపురం డివిజన్ ఆహార సంఘం సమావేశం ఇటీవల ఇక్కడ ఆర్.టి.వో. శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. సెంట్రల్ డెల్టాలో రెండవపంటకు ఏప్రిల్ మొదటి పక్షంలోపలిగానీరువదులవేయాలనీ పీ.డబ్ల్యు.డీ. అధికారులను కోరుటకు విజ్ఞప్తులందార్లు.

స్థానిక పాటశాలల్లోనూ భోజనపథకాన్ని ఎక్కువగా గోధుమలు ఉపయోగించేటట్టు ప్రోత్సహించాలనికూడా నిర్ణయించారు. (స్వ.వి.)

గింతవలసిందిగా రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకగ్రీవంగా కోటారి సంఘానికి నివేదించాయని వెల్లడించారు.

పట్టభద్రులుకాని ఉపాధ్యాయులకు — రూ. 200—400 పట్టభద్రులకు — రూ. 300—600 పోస్ట్‌గ్రాడ్యుయేట్లకు రూ. 350—700 ప్రధానోపాధ్యాయులకు రూ. 500—1000, హెడ్మాస్టర్ సెకండరీ పాటశాలల ఉపాధ్యాయులకు — రూ. 800—1200 వేతనంస్కేళ్లు జిల్లాపరిషత్తుల ఆజమాయిషీనుంచి తొలగించాలని సూచించారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటిఫికేషన్

నెం. ENC/P/BNC/XXXX/ తేది 7—4—1966

ఈ క్రింద తెలిపిన పనులుచేయుటకు నిర్ణీత ఫారములలో వేరువేరుగా సీలుచేసిన టెండర్లు ఇంజనీరు-ఇన్-చీఫ్ (ప్రాజెక్టు), దక్షిణరైల్వే, 18 మిల్లర్‌రోడ్, బెంగుళూరు-6 వారికి 10—5—66 తేదీ సాయంత్రం 3—00 గంటలవరకు కోరబడుచున్నవి.

పరున నెం.	పనిపేరు	సుమారు విలువ	ధరావతు సొమ్ము	పూర్తిఅగు కాలం
	హాస్పిటల్ మరియు గుంతకల్లు మధ్య ప్రత్యేకంగా ఒక బ్రిడ్‌గేజ్ రైలు వేయుట.	రు.	రు.	
1.	164/4.5 మైలువద్ద కట్టదలిచిన 137-ఎ. నెంబరు రోడ్ ఓవర్ బ్రిడ్జి కట్టుటకై కావలసిన గ్రానైటు రాయి, జెల్లీ, ఇసుక సప్లయి చేయుట.	76,800	1,920	4 నెలలు
2.	హొస్పేట రైల్వే స్టేషన్ సమీపమున 164/4.5 మైలు వద్ద కట్టదలచిన (137—ఎ) రోడ్ ఓవర్ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్లు చేయుట.	3,42,700	8,568	6 నెలలు
3.	హొస్పేటవద్ద కూడలి యేర్పాటు— పీ.డబ్ల్యు.డి. ఆఫీసు, స్టోర్సు, స్మిత్రీషెడ్ రెండు సీట్ల డ్రై టైప్ లెట్రీనులు, కట్టుట మరియు పల్లపు ప్రాంతాన్ని మట్టితో పూడ్చుట.	19,000	475	4 నెలలు

టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది, వేళ: 5—5—66 మ. 3.00 గం.

ధరావతు సొమ్ముడిపాజిట్టు చేయుటకు ఆఖరు తేది, వేళ: 7—5—66 మ. 3.00 గం.

టెండరు అందుకొనుటకు ఆఖరు తేది, వేళ: 10—5—66 మ. 3.00 గం.

టెండరులు తెరువబడు తేది, వేళ: 10—5—66 మ. 3.30 గం.

ధరావత్తు మొత్తమును మందుగానే డివిజనల్ పే మాస్టరు/గుంతకల్ లేక పబ్లిక్ లేక చీఫ్ క్యాషియర్/దక్షిణరైల్వే / పార్కుటవున్ /మద్రాసు—3 వారిదగ్గర పైన తెలిపిన తేదీ వేళకుగాని లేక అంతకు మందుగాని చెల్లించి రసీదుపొంది, సదరు రసీదును టెండరునకు తప్పక జతపరచి పంపవలెను.

ఇతర వివరములు మరియు టెండరు ఫారములు (ఇతరులకు మార్చరానివి) కావలసిన వారు డివిజనల్ పే మాస్టరు గుంతకల్లు లేక హుబ్లీ లేక చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు—3 లేక దక్షిణ రైల్వేమీది ఏ స్టేషనుమాస్టరుకుగాని, పైన టెండరు ఫారముల పెట్టు ఒకటికి రు. 10/— (తిరుగు జమలాని మొత్తం) చెల్లించి పొందిన రసీదును దాఖలు పరచి పైనతెలిపిన తేదీ వేళకుగాని లేకఅంతకుముందుగాని ఇంజనీర్-ఇన్-చీఫ్ (ప్రాజెక్టు) దక్షిణరైల్వే, 18, మిల్లర్స్ రోడ్, బెంగుళూరు—6 వారి ఆఫీసునుండి పొందవచ్చును.

ఈ ఆఫీసునకు నేరుగా పంపిన డబ్బు అందుకోనబడదు.



సురక్షితమైనది
భద్రతకలది
శక్తివంతమైనది
సేవాయుతమైనది
నైపుణ్యత గలది

నేటికి 71 సంవత్సరాలుగా మీసేవ చేయుచున్న

పంజాబ్ నేషనల్ బేంక్

అధికోత్పత్తి సాధనములే
స్వయం సమృద్ధికి ఆధారములు

PRATIBHA-PNB-5511 TB.

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం: చైత్ర బహు అష్టమి 1966 సం. ఏప్రిల్ 13 బుధవారం బుధౌ అష్టమి : వ. 11.57; ఉ. సా. 8.58; నక్షత్రం: రా. 1.27 మీదట 8.15 వరకు.

1966 సం. ఏప్రిల్ 14 గురువారం గురౌ నవమి : వ. 2.12 ; శ్రవణం రా. 11.50; వర్జ్యం : వె 4.20 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరుతేయువి యొరిరించిన
పరవన యుత్రియము తన మనంబువలను దా
నొరులకు నవి పేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. చైత్ర బహు అష్టమి బుధవారం

ఉక్కు కర్మాగారం

—:o:—

మార్చి 18 న శాసన సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి "ఐదవ ఉక్కు కర్మాగారం విశాఖ పట్టణంలోనే నెలకొల్పబడగలదని తాము విశ్వసిస్తున్నామని, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతోను, ఉక్కు శాఖామంత్రి శ్రీ టి. ఎన్. సింగ్‌తోను జరిపిన సంప్రదింపులవల్ల, ఐదవ ఉక్కు కర్మాగారం విశాఖ పట్టణంలోనే నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నదనే భావం అనుకు కలిగింద"ని చెప్పారు. "స్థలం నిర్ణయం వచ్చే రెండు వారాలలో జరగగలదని తాము భావిస్తున్నామ"ని కూడా ఆ సందర్భంలో ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ఈ మాటలు చెప్పి అప్పుడే రెండు వారాలు దాటిపోయింది. ఎటువంటి నిర్ణయంగాని జరగలేదు. కాని ఆలోగా ఈ ఉక్కు కర్మాగారాన్ని గురించి కొత్త వార్తలు, కొత్త ప్రతిపాదనలు మాత్రం పుట్టుకువస్తున్నాయి. ఇప్పుడు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలమేగాక, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మొదలైనవారు సేలంలో, హోస్పేటలో, విశాఖపట్టణంలో చిన్న చిన్న ఉక్కు కర్మాగారాలు ఏర్పడితే బాగుంటుందన్న ప్రతిపాదన చేస్తున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడార్ కూడా ఇదే విధంగా అన్నట్లు ఆయన హైదరాబాదు వున్నట్లు ఆయన హైదరాబాదు సమావేశంవల్ల విదితం అవుతున్నది.

ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశంతో పాల్గొని వచ్చిన అనంతరం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం పత్రికా విలేఖర్లతో గోష్ఠిలో ఇట్లా అన్నారు. "సేలం, హోస్పేట, విశాఖపట్టణంపద్ద మూడు చిన్న తరహా ఉక్కుఫ్యాక్టరీలను స్థాపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి సూచించి ఉన్నాను. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కూడా ఇందుకు సుముఖంగా ఉన్నారు. ఒక్క శ్రీ నిజలింగప్పయేగాక, కేంద్ర పౌర విమానశాఖ మంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి కూడా ఇందుకు సుముఖంగానే ఉన్నారు. హైదరాబాదులో శాస్త్రి హైడియంకు ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి పరిపూర్ణమైన పెద్ద ఉక్కు కర్మాగారం స్థాపనకు ఒక్క తరం పడుతుందని, నిధులు తగినంతగా లేనందున మైసూరు, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో చిన్నతరహా ఉక్కు కర్మాగారాలను స్థాపించి తద్వారా ఉక్కు కర్మాగారం స్థాపించే కర్మాగారం మాత్రం ఆంగ్లో-అమెరికన్ కన్సార్షియమ్ నిపుణులు సిఫార్సు చేసిన స్థాయిలో మాత్రంఉండకూడదు. అందుకు భిన్నంగా అభావంగా ఉండటం అన్నది ఒకటి. పెద్ద కర్మాగారం కట్టాలంటే ఒక్కతరం పట్టుతుందన్నది ఇంకొకటి కారణాలుగా చెప్పబడుతున్నాయి అయితే ఇప్పుడు ఆంధ్రలో ఒక చిన్న తరహా కర్మాగారాన్ని, మద్రాసు రాష్ట్రంలో ఇంకో చిన్న తరహా ఫ్యాక్టరీని, మైసూరులో ఇంకో చిన్న తరహా ప్రాజెక్టునుస్థాపించడానికి పూనుకొంటే డబ్బు కొరకు కరలేదా అన్న సమస్య కూడా ఇక్కడ ఒకటి వుంది అంతేగాక విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారాన్ని పెద్దయెత్తున నిర్మించడానికి అంగ్లో-అమెరికన్ కన్సార్షియమ్ సహాయం చేస్తారన్న మాట వుంది. విశాఖలో ఐదవ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికైతే విదేశాలలో డబ్బు తేలిగ్గా పుడుతుందని వారు తమ నివేదికలో పేర్కొని వున్నారు. అటువంటి సందర్భంలో ధనాభావం సమస్య ఎక్కడో అర్థంకాకుండా వుంది.

పైన పేర్కొన్న పెద్దలు చెప్పిన అంశాలనుబట్టి మాట్లాడుతూ దక్షిణ దేశంలో ఒక్క రాష్ట్రంలో మాత్రమే ఉక్కు కర్మాగారం ఏర్పడి లాభం లేదు ఏర్పడితే మూడు రాష్ట్రాలలో చిన్న తరహా ఉక్కు కర్మాగారాలు ఏర్పడాలి లేకపోతే లేదు అన్న ధోరణి స్పష్టంగాను కాకుండా, అస్పష్టంగాను కాకుండా గోదరిస్తున్నది ఇక్కడ అర్థికమైన, సాంకేతికమైన సౌలభ్య సౌకర్యాలుగాక, కేవలం ప్రాంతీయ రాజకీయాలు ప్రాచుర్యాన్ని వహిస్తున్నాయి ఆ కారణం చేతనే ఇప్పుడు ఈ ఐదవ ఉక్కు కర్మాగారం స్థాపనకు స్థలం నిర్ణయం విషయంలో కేంద్రంలో ఎనలేని జాప్యం జరుగుతున్నది

మార్చి 18 వ తేదీనాడే గౌరవ ఏప్రిల్ 1 వ తేదీనాడు కూడా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి రాష్ట్ర శాసన సభలో "ఐదవ ఉక్కు కర్మాగారంస్థాపన విషయమై రెండు వారాల్లో నిర్ణయం జరగవచ్చునని ప్రకటించారు ఆ రెండు వారాలకు ఇంకా కొంచెం వ్యవధిఉంది కాని ఈలోగా మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం రెండు మూడు మార్లు చేసిన సిఫార్సు మేరకు నిర్ణయం జరుగుతుందా? లేక రాజకీయమైన, ప్రాంతీయమైన ఒత్తిడుల ప్రకారం చెలరేగుతున్న ప్రతిపాదనలను అనుసరించి మూడు చోట్ల మూడు కర్మాగారాల స్థాపనకు సంబంధించిన ప్రకటన జరుగుతుందా? ఇదే ఇప్పుడు చూడవలసి వుంది.

మద్రాసు రాష్ట్రాలలో ఒక్కొక్క చిన్న తరహా ఉక్కు కర్మాగారం స్థాపించడానికి కేంద్రం సుముఖంగా ఉండవచ్చు." అన్నారు.

దీనిని బట్టి ఇప్పుడు పెద్ద ఉక్కు కర్మాగారం స్థాపనసమస్య ప్రస్తుతానికి వెనక్కుపోయినట్లే. మనం అర్థం చేసుకోవలసి ఉంటున్నది కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ కూడా "దక్షిణాది రాష్ట్రాలన్నింటిలోను కేంద్రం ఉక్కు కర్మాగారాలను స్థాపించా" లని అదే హైదరాబాద్ సభలో మాట్లాడుతూ అన్నారు. ఇక్కడ ఎవ్వరూ విశాఖలో ఉక్కు కర్మాగారం స్థాపనకు వ్యతిరేకులు కారు. కాని ఆ స్థాపించే కర్మాగారం మాత్రం ఆంగ్లో-అమెరికన్ కన్సార్షియమ్ నిపుణులు సిఫార్సు చేసిన స్థాయిలో మాత్రంఉండకూడదు. అందుకు భిన్నం అభావంగా ఉండటం అన్నది ఒకటి. పెద్ద కర్మాగారం కట్టాలంటే ఒక్కతరం పట్టుతుందన్నది ఇంకొకటి కారణాలుగా చెప్పబడుతున్నాయి అయితే ఇప్పుడు ఆంధ్రలో ఒక చిన్న తరహా కర్మాగారాన్ని, మద్రాసు రాష్ట్రంలో ఇంకో చిన్న తరహా ఫ్యాక్టరీని, మైసూరులో ఇంకో చిన్న తరహా ప్రాజెక్టునుస్థాపించడానికి పూనుకొంటే డబ్బు కొరకు కరలేదా అన్న సమస్య కూడా ఇక్కడ ఒకటి వుంది అంతేగాక విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారాన్ని పెద్దయెత్తున నిర్మించడానికి అంగ్లో-అమెరికన్ కన్సార్షియమ్ సహాయం చేస్తారన్న మాట వుంది. విశాఖలో ఐదవ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికైతే విదేశాలలో డబ్బు తేలిగ్గా పుడుతుందని వారు తమ నివేదికలో పేర్కొని వున్నారు. అటువంటి సందర్భంలో ధనాభావం సమస్య ఎక్కడో అర్థంకాకుండా వుంది.

పైన పేర్కొన్న పెద్దలు చెప్పిన అంశాలనుబట్టి మాట్లాడుతూ దక్షిణ దేశంలో ఒక్క రాష్ట్రంలో మాత్రమే ఉక్కు కర్మాగారం ఏర్పడి లాభం లేదు ఏర్పడితే మూడు రాష్ట్రాలలో చిన్న తరహా ఉక్కు కర్మాగారాలు ఏర్పడాలి లేకపోతే లేదు అన్న ధోరణి స్పష్టంగాను కాకుండా, అస్పష్టంగాను కాకుండా గోదరిస్తున్నది ఇక్కడ అర్థికమైన, సాంకేతికమైన సౌలభ్య సౌకర్యాలుగాక, కేవలం ప్రాంతీయ రాజకీయాలు ప్రాచుర్యాన్ని వహిస్తున్నాయి ఆ కారణం చేతనే ఇప్పుడు ఈ ఐదవ ఉక్కు కర్మాగారం స్థాపనకు స్థలం నిర్ణయం విషయంలో కేంద్రంలో ఎనలేని జాప్యం జరుగుతున్నది.

మార్చి 18 వ తేదీనాడే గౌరవ ఏప్రిల్ 1 వ తేదీనాడు కూడా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి రాష్ట్ర శాసన సభలో "ఐదవ ఉక్కు కర్మాగారంస్థాపన విషయమై రెండు వారాల్లో నిర్ణయం జరగవచ్చునని ప్రకటించారు ఆ రెండు వారాలకు ఇంకా కొంచెం వ్యవధిఉంది కాని ఈలోగా మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం రెండు మూడు మార్లు చేసిన సిఫార్సు మేరకు నిర్ణయం జరుగుతుందా? లేక రాజకీయమైన, ప్రాంతీయమైన ఒత్తిడుల ప్రకారం చెలరేగుతున్న ప్రతిపాదనలను అనుసరించి మూడు చోట్ల మూడు కర్మాగారాల స్థాపనకు సంబంధించిన ప్రకటన జరుగుతుందా? ఇదే ఇప్పుడు చూడవలసి వుంది.

తెలుగు అభివృద్ధిపట్ల ప్రభుత్వ ఉదాసీనత

హైదరాబాద్ సభలో ప్రముఖుల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12 : రాష్ట్రంలో తెలుగు అధికారభాషగా చేసినప్పటికీ, తెలుగును అభివృద్ధిచేసే అన్నివ్యవహారాలకు సరిపడగల వ్యవస్థానాన్ని దానికి కల్పించడంలో ప్రభుత్వానికి "సరియైన విధానం ఏదీ లేదు" అని మొన్న సాయంత్రం ఇక్కడ ఒక సభలో పలువురు వక్తలు విచారాన్ని వ్యక్తం చేశారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తువారు నిర్వహిస్తున్న ప్రాచ్యకళాశాల ప్రథమవార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ, ఇంగ్లీషుపట్ల మోజు తున్న శ్రద్ధాసక్తులను ప్రభుత్వం తెలుగుపై కనబరచడంలేదని వారు విమర్శించారు.

ఈ సభకు ప్రజాపార్టీ నాయకులు శ్రీ లెన్నేటి విశ్వనాథం ఆధ్యక్షతవహించారు.

ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య ఈ సభలో ప్రసంగిస్తూ, గత అయిదారు దశాబ్దాలలో తెలుగు వెలుగులోకివచ్చే అవకాశాలు లేకపోవడంవలన కొన్ని ఉద్యమాలు బయలుదేరినవని అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయాలలో ఉన్నత పాఠశాలలో బోధనా భాషగా వుండాలన్న ప్రతిపాదన అప్పుడే వచ్చినదనీ, అయితే అందుకు ఇప్పటి ఆర్థికవనరే అప్పుడూ తలఎత్తినవని ఆయన అన్నారు. ఏమైనప్పటికీ ఈవాటికే ఆంధ్రుల మాతృభాష అయిన తెలుగు రాష్ట్రంలో ప్రాధాన్యతను సంపాదించుకున్నందుకు సంతోషిస్తున్నామని ఆయన అన్నారు. అయితే, మళ్లీ ప్రభుత్వం ఇంగ్లీషులో బోధించే పాఠశాలకు మాత్రమే ప్రోత్సాహం కలిగిస్తున్నదనీ, ఇందుకు సముఖంగావున్న అధికారులు పిల్లలు ఆ బళ్లలోనే చదువుకుంటున్నారనీ, ఒకవైపు తెలుగుకు ప్రాముఖ్యతనిస్తూ, ఇంగ్లీషు పాఠశాలలను ప్రారంభించడంలో ఉద్దేశం అవగతం కావడం లేదనీ ఇది విచారకరమైన విషయమని అన్నారు.

ఉన్నతవర్గాల పిల్లలను ఇంగ్లీషు బడులకు పంపడం, క్రిందివర్గాలవారి పిల్లలను తెలుగుబడులకు పంపడంవలన ఏర్పడుతున్న అసమానత్వం ప్రజాస్వామ్యంలో శ్రేయస్కరం కాదని శ్రీ వెంకటరంగయ్య అన్నారు. 24, 25 సంవత్సరాలకు పూర్వంవున్న పరిస్థితికి విరుద్ధమైనశక్తులు ఇప్పుడు ప్రబలుతున్నవనీ, వీటిపర్యవసానం ఎలా అరికట్టాలో ప్రస్తుత తెలుగుభాషోపాసకులు గట్టిగా ఆలోచించాలని ఆయన కోరారు. తెలుగును ఆత్మేపిస్తూ, అడుగుతగల కూడడం దేశానికి లాభకరం కాదనీ, ఈ బాటను పరిపుష్టం చేయడం అవసరమనీ ఆయన అన్నారు. సరియైన పదజాలం కొరవడినందున తెలుగు వెనుకబడిపోతున్నదనే ఆందోళన అవసరమని ఆయన చెప్పారు. భాషావిషయంలో భారత దేశంలో రాజకీయ ప్రభావం ఎక్కువగావున్నదనీ, అయితే ఈ దేశంలో పరిస్థితులనుబట్టి అది తప్పదని తమకు అనిపిస్తున్నదని ఆయన అన్నారు.

14 భాషలకు ప్రభుత్వం గుర్తింపు కలిగించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇన్ని భాషలలో ప్రభుత్వం ఎలా నడుస్తుందో పాస్యస్పదంగా వున్నదని ఆచార్య వెంకటరంగయ్య అన్నారు. త్రిభాషాసూత్రాన్ని ప్రస్తావించి ఇందువల్ల సంస్కృతం దెబ్బతిని, మైనకబడిపోయే ప్రమాదం వున్నదని ఆయన ఆందోళన వెలిబుచ్చారు మూడు భాషలను నేర్చుకొనే వుటికి, సంస్కృతం నేర్చుకునే ఓపిక ఎవరికీ ఉండదనీ, దేశంలో సమైక్యత సంస్కృతి నిర్మాణమవడానికి ఏ భాష కారణమయిందో ఆ భాష—సంస్కృతం—కు ఈ త్రిభాషాసూత్రంవలన స్థానం వుండలేక పోవడం విచారాన్ని కలిగిస్తుందన్నారు. త్రిభాషాసూత్రం వున్నంతకాలం సంస్కృతానికి భవిష్యత్తు లేదు పస్తుసమవుతుంది. మాతృభాషలలో మాట్లాడ్డం ఒకటి ముఖ్యమే. రెండవది అధికారభాష. అయితే మూడవ భాష ఏది నేర్చుకోవాలో అగమం కావడం లేదు. విద్యావిషయంకంగా, రాజకీయంగా త్రిభాషాసూత్రం మంచికాకుండా అత్యంత ప్రమాదకరమైనసూత్రం యిది. అందువల్ల ఈ విషయంలో విద్యావేత్తలు పునరాలోచించాలి" అని ఆయన అన్నారు.

తెలుగులో వ్యవహారభాష, గ్రాంథిక భాషల విషయంలో వున్నవాదాన్ని ప్రస్తావిస్తూ, ఇటువంటి వాదాలవల్ల ప్రయోజనమేమీ లేదనీ, శ్రీ వెంకటరంగయ్య అన్నారు. "ఇది ఎల్లప్పుడూ ప్రవహిస్తూనే ఒక ప్రవాహం వంటిది. గతంలో అలాగే ప్రవహించనివ్వాలి. ఈ ప్రవాహం ప్రస్తుతం వ్యవహారికభాషనైపుణ్యం వున్నది. అదేగాక గ్రాంథికం వ్రాసే పండితులు ఈనాడు తక్కువయ్యారు. వ్రాసినా అది చదివి, అర్థం చేసుకునేవారు అంతకంటే కొరవయ్యారు. అందుకే వ్యవహారికభాష అభివృద్ధికి ఏంచేయాలో పండితులంతా సమగ్రంగా ఆలోచించడం మంచిది. అందువలన శతాబ్దం తరువాత ప్రజలు కూడా చదివి అర్థం చేసుకోగలిగేటట్లు వ్యవహారికభాష కలిగించడం అవసరం. అంతేగాదు, ఈ వైజ్ఞానిక యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ వ్యవహారికలకు అనుగుణంగా తెలుగుభాష రూపులు దిద్దాలి" అని ఆయన ఉద్బోధించారు.

ఇటీవలగా దేశంలో విద్యార్థులు వ్యవహరిస్తున్న తీరును గురించి మాట్లాడుతూ, వారు శ్రేయం అందోళన, అణచడులకు కారణమవుతున్నారనీ, ఇది సరిపడదగిన పనియనీ ఆయన అన్నారు. విద్యావంతులైన అనేక రంగాల్లో ప్రవేశించి దేశాన్ని పరువువలనిన నేటి యువజనులు పెద్ద పెద్ద విప్లవాలు లేవదీసి, ఏదో సాధిద్దామనీ, దేశాన్ని పునర్నిర్మాణం చేద్దామనీ అనుకోవడం కేవలం భ్రమ" అని ఆచార్య వెంకటరంగయ్య స్పష్టం చేశారు.

సభకు అధ్యక్షులు వహించిన శ్రీ విశ్వనాథం గారు మాట్లాడుతూ, ప్రస్తుత ఆంధ్ర భాషాసంపదలు మన శక్తికొలదీ తెలుగుకు క్రొత్తచేవ, పరిణతి కలిగించాలని కోరారు.

శ్రీ పరుచూరు కోదండరామిరెడ్డి మాట్లాడుతూ, తెలుగు అధికారభాష అయినప్పటికీ గట్టిపట్టు ఏదీ కన్పించడం లేదని మిథ్యం చాలు. తెలుగుభాషను క్రొత్తపదాలు సృష్టించి పునరుద్ధరించైన అర్థం చెప్పవలసివచ్చిన అందువల్ల భాష దెబ్బతినే పరిస్థితి కలుగకూడదని అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య దివాకర్ల వెంకటావధానిగారు మాట్లాడుతూ, రాజకీయ నాయకులు తెలుగు ప్రోత్సహిస్తామని మాటలలో చెబుతున్నారేగాని, ఇంగ్లీషులో విద్యనభ్యసించిన పాలకులు విద్యదగ్గిన ప్రోత్సహిస్తున్నారని విచారాన్ని వెలిబుచ్చారు. పాఠశాలలలో వ్యవహారాలను పరీక్షించడానికిచ్చే బిల్లులవిద్యాకారులు తెలుగు వచ్చినవారిని నియమించాలని ఆయన కోరారు. వారు పాఠశాలలకు వచ్చి కేవలం ఇంగ్లీషు, దేశచరిత్ర మొదలైన విషయాలకు సంబంధించిన తరగతులనే పరిశీలించి, తెలుగుభాషలో వారికి ప్రవేశం లేక తెలుగు తరగతులను సరిగా పరీక్షించడం లేదన్నారు. అవసరమైతే తెలుగు వచ్చిన ప్రత్యేక ఉద్యోగులను నియమించి, తెలుగు విద్యాబోధన ఎలా జరుగుతోందో పరిశీలన చేయిస్తుండాలని అన్నారు. తెలుగు పండితులపై ప్రభుత్వం పెట్టిన నియమాలు మరేభాషలో లేవని ఆయన అన్నారు.

అనంతరం శ్రీ రంగాచారి ప్రసంగిస్తూ, ప్రాచ్యకళాశాల ప్రధానోపాధ్యాయిని జీత భత్యాలను పెంచడం అవసరమన్నారు.

శ్రీ ఎం. పూర్ణచంద్రరావు (కళాశాల సాహిత్య సమితికార్యదర్శి) సందర్శనాన్ని తెలిపారు.

శ్రీ బ్రహ్మయ్యకు ఖమ్మంలో పౌరసన్మానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12 : ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య 13 వ తేదీ సాయంత్రం ఇక్కడినుంచి బయలుదేరి రాత్రికి ఖమ్మం చేరుతారు. 14 వ తేదీ ఉదయం ఖమ్మంలో పౌరసన్మానం జరుగుతుంది. అనంతరం సత్తుపల్లివెళ్లి అక్కడ హైస్కూలుభవన ప్రారంభోత్సవసభకు అధ్యక్షతవహిస్తారు. ఆ రాత్రికి గంధసరం, బచిగిళ్లపాడుమీదుగా కొత్తగూడెం చేరుతారు. ఆ రాత్రికి అక్కడ ఉంటే 15 వ తేదీ ఉదయం కొత్తగూడెం నుంచి భద్రాచలంవెళ్లి రామాలయం సందర్శిస్తారు. తిరిగి అక్కడనుంచి కొత్తగూడెం వచ్చి ఆ సాయంత్రం ఖమ్మం వస్తారు. 16 వ తేదీన ఖమ్మంలోఉండి 17 ఉదయానికి హైదరాబాదు చేరుతారు.

రాష్ట్రంలో గాంధి శతజయంతి నిర్వహణకు సంఘం

గవర్నర్ భానుపిళ్లై అధ్యక్షులుగా ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 12:

గవర్నర్ శ్రీ పట్టంభానుపిళ్లై అధ్యక్షుడుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గాంధి శతజయంతిఉత్సవసంఘాన్ని ఏర్పాటుచేసింది

ఈ సంఘం కార్యవర్గంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎం. ఆర్. అప్పారావు, మీర్ లాయక్ అలీఖాన్, నాలుగు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, సభ్యులుగా వున్నారు. శ్రీయుతులు కొట్టే విశ్వనాథం, పి. వెంకటేశ్వర్లు, గౌతు లచ్చన్న ప్రభృతులతోసహా 26 మంది ఉత్సవసంఘంలో సభ్యులుగా వున్నారు.

గాంధి శతజయంతి 1969 లో జరుపుకోవన్నా, వాటిని సముచితంగా ఒరిపేందుకు ఏర్పాట్లు చేసేనిమిత్తం సంఘాన్ని ముందుగా ఏర్పాటు చేశారు.

కవిరాజు కవితా ప్రతిభ వర్ధంతి సభలో ప్రముఖుల జోహార్లు

విజయవాడ, ఏప్రిల్ 11 : స్థానిక కవిరాజ పరిషత్ సమితి ఆధ్వర్యాన నిన్న సాయంత్రం ఇక్కడ రామమోహన్ గ్రంథాలయం హాలులో కవిరాజ త్రివురనేని రామస్వామి చౌదరి వర్ధంత్యుత్సవం జరిగింది. సభకు శ్రీ ఎర్రాజు మాధవాచార్యులు అధ్యక్షత వహించారు. కవిరాజ పరిషత్ సమితి అధ్యక్షుడు శ్రీ కలపాల సూర్యనారాయణరావు (కృష్ణా జిల్లా ఎల్. ఎల్. ఎ. అధ్యక్షుడు) అధ్యాత్మలకు స్వాగతం చెబుతూ సమితి లక్ష్యాలను వివరించారు. కవిరాజ సాహిత్య ప్రచారానికి చేపట్టిన కృషిని వివరించారు.

శ్రీ కొదాలి లక్ష్మీనారాయణ సభను ప్రారంభిస్తూ, కవిరాజ జీవితంలోని ముఖ్య మట్టాలను సంగ్రహంగా వివరించారు. వర్ధంతి ఉత్సవాలు జరుపుకున్న సమితి వారిని అభినందించారు. సభాధ్యక్షులు శ్రీ ఎర్రాజు మాధవాచార్యులు కవిరాజు గారి సాహిత్యంలోని విశిష్టతను వివరించారు.

శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, కవిరాజు ఆశయాలను మరింతగా, ఆచరణలో పెట్టవలసిన అవశ్యకత కూడా పెచ్చినదని అన్నారు. కవిరాజు ఆ రోజులలో చేసిన సంగ్రామం కంటే పెద్ద సంగ్రామం పడుచు వలసిన తరుణమిది అని శ్రీ గోపాలకృష్ణమూర్తి అన్నారు. కవిరాజు రచన అణుశక్తి వంటిదని ఆయన బాటన వయపిస్తే చాలునని శ్రీ గోపాలకృష్ణమూర్తి ఉద్బోధించారు.

శ్రీయుతులు కొండపిటి వెంకట కవి, టి.కుటుంబరావు, కె.వెంకట్రామరెడ్డి, గోవర్ధనగారలు ప్రసంగించారు. సమితి కార్యదర్శి శ్రీ కె.వి. మల్యాద్రి వందనసమర్పణచేశారు.

మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టుల ఏర్పాటు

విజయవాడ న్యాయవాద పరిశీలక బృందం సూచన

విజయవాడ, ఏప్రిల్ 12 : ప్రస్తుతం విజయవాడ పట్టణంలో మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టుల పునర్వ్యవస్థీకరణ చేపట్టు నిమిత్తం మున్సిఫ్ మేజిస్ట్రేట్లు అనవసరమని ఇద్దరే సివిల్, క్రిమినల్ కేసులు విచారణ చేయవచ్చు, ఇక్కడ వ్యాయవాదుల సంఘం వెలకోల్పిన పరిశీలకబృందం తమ అభిప్రాయాన్ని ప్రకటించింది.

రాష్ట్రంలోని న్యాయస్థానాలు ముఖ్యంగా విజయవాడ కోర్టుల పునర్వ్యవస్థీకరణం విషయం శాసనబృందంవారు పరిశీలనలు జరిపి తమ అభిప్రాయాన్ని ప్రకటించారు.

రాజ్యాంగ చట్టంలో సంకల్పించబడిన ప్రకారం న్యాయ నిర్వహణకు ప్రస్తుతం ఉన్న లెంచి కోర్టులు, గౌరవ న్యాయస్థానాలు ఎంతమాత్రం దోహదకారకమవుతాయో వాటిని వెంటనే రద్దుచేయాలని వారు సూచించారు.

విజయవాడపట్టణంలో జిల్లాకోర్టు స్థాపించాలని, అది సాధ్యం కాకపోతే కనీసం అదనపు జిల్లాకోర్టుకైనా ఏర్పాటుచేయాలనీ వారు సూచించారు. ప్రజలకు చేరువలోనే న్యాయ విచారణ జరగాలనే సూత్రానికి ఈ ఏర్పాటు అనుగుణంగా ఉండగలదన్నారు. కృష్ణా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు విజయవాడ పట్టణం అందుబాటులో ఉన్న కేంద్రమని వారు పేర్కొన్నారు.

తాలూకాకు ఒక మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టు ఉండాలనే సూత్రాన్ని పాటించి ప్రతి ఏర్పాటు ఒక మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టు ఏర్పాటుచేయాలని ఈ కోర్టుకు 2వ తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేటు కోర్టు హోదా ఉండాలని, వారికి ప్రస్తుత మున్సిఫ్‌మేజిస్ట్రేట్లకున్న అధికారులు సెషన్లకాజ, ధాన్యసేరలు విచారించటం ప్రస్తుతం జెంట్రల్ కోర్టులు గౌరవమేజిస్ట్రేటులు విచారణచేస్తున్న కేసులన్నీ విచారణచేసే అధికారాలు ఉండాలనే అభిప్రాయం వ్యక్తంచేశారు.

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా జీవన వ్యయం పెరిగిపోవటంమూలంగా న్యాయవాదులకు నిర్ణయించి ఫీజు పెంచాలని కోరారు. 10,000 వరకు 12 శాతం తరువాత 12 శాతం 5 శాతం వరకు ఉండేవిధంగా న్యాయవాదులు ఫీజు నిబంధనను సవరించాలని తమ అభిప్రాయం వ్యక్తంచేశారు.

కనీసం 10 సంవత్సరాలు అనుభవం కలిగిన న్యాయవాదులకు తగినవిధమైన వ్రాతపరీక్షల మూలంగా న్యాయాధికారుల నిర్ణయం జరగాలని, మున్సిఫ్ మేజిస్ట్రేటుకు ప్రారంభంలో భత్యం కాకుండా రు. 600 జీతం నిర్ణయించాలని అభిప్రాయం ప్రకటించారు.

న్యాయవాదులలో వృత్తికి సంబంధించిన విలువలు దిగజారిపోవడానికి తమ అందోళన ప్రకటించి 1961 వ సంవత్సరం న్యాయవాదుల చట్టం ప్రకారం అఖిలభారత న్యాయవాదుల సంఘం నిర్ణయించిన అదర్శాల అనుబంధపటంలో పేర్కొంచి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు తెచ్చి వృత్తి గౌరవాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు.

న్యాయవాదులకు విధించిన ప్రస్తుతదుస్థితి మనమాత్రావరణ సంస్థితులకు అనుగుణంగాలేవని గౌను అవసరము లేదని, తెల్లని పంట్లాము, తెల్లని చొక్కా, గోధుమ రంగు కోటు ఉండాలని సూచించారు. పేద సెలవు విషయంలో మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులకు ఇతర కోర్టులకు వ్యత్యాసం ఉండకూడదనీ అన్ని కోర్టులు జూన్ నెలలోనే తెరవాలనీ సూచించారు.

లేఖలు

సీపలయిన కాంగ్రెసు : నకిలీ కాంగ్రెసు

ఆర్యా,

వచ్చే జనరల్ ఎన్నికలలో 50 శాతం సీట్లు సీపలయిన కాంగ్రెసువారికి ఇవ్వాలని శ్రీ సీఎం సంజీవరెడ్డిగారు పెలవిచ్చినట్లుగా ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ లుకలాపు లక్ష్మణరావుగారు బందరులో తెలియచేసినట్లు పత్రికలో వెలువడిన వార్త చాలమంది చదివే ఉంటారు. అసలు పోటీచేసే సీట్లు "సీపలయిన వారు నకిలీ అయినవారు" చేతో మరం పంచుకుంటూనే, సీపలయినవారు కారని తెలియు వారిని ఏమం సీట్లకు పోటీ చేయిస్తారనేది ఇందుమూలముగ ప్రజలు తెలుసుకోగలుగుతారు. ఇలాంటి ప్రకటనలు కాంగ్రెసుకు ప్రతిష్టయో, అప్రతిష్టయో చేరుగ చెప్పుకోవలసిన పనిలేదు. కాంగ్రెసు అధికారం స్వీకరించాక కొంత పనికి తయారయిందనేది ప్రజలందరకు తెలుసు. అందుకే ఆలోజుకోజు పార్టీ నైతికముగా పతన మవుతుండడం, పరిపాలనారంగము బరాబు కావడం, ప్రజలకు ఇబ్బందులు దరుగుండడం జరుగుతున్నది.

అసలు సీపలయిన కాంగ్రెసని, నకిలీ కాంగ్రెసని పరీక్షచేసేదెవరు? ఆ నిర్ణయాన్ని అంగీకరించేదెవరు? అసలు ఎట్లా ఎన్నికచేసే కమిటీలోగాని పెద్దలలో ఎవరు సీపలయినవారో ఎవరు కారో ఎవరు చెప్పగలరు? సర్టిఫికేట్లు సృష్టించి ప్రభుత్వ ఉద్యోగం పంపదించిన వార్తలను కొన్నాళ్లక్రితమే ప్రభుత్వం పరిగట్టి, పట్టుకొని శిక్షించి, వదలుండి బర్తరఫ్ చేయగలుగుతుంది. కాని రాజకీయ బాధితులు గాకపోయినా సర్టిఫికేట్లు సృష్టించి ప్రభుత్వం తాలూకు భూములు పంపదించు నకిలీ దేశభక్తులు ప్రభుత్వమే పట్టుకోవానికి శ్రద్ధ చూపుట లేనప్పుడు పార్టీకి సాధ్యమా? అవసరమా?

దేవస్థానపు ఆస్తులు అదాయాలపై ధర్మకర్తలుగ, ట్రస్టీలుగ, అర్చకులుగా అధికారం గలిగి కాజేస్తున్న భిక్షగాళ్లర్లు ఎందరు లేరు వారిని దైవశిక్షలు కాదనడానికి ఎవరికి దమ్ములున్నాయి?

అలాగే కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వాలు నుండి, వర్గకములో పెట్టుబడి పెట్టినట్లుగా పార్టీకి పెట్టుబడిపెట్టి, తద్వారా మూలస్థానాలాక్రమించుకొనగల దేశభక్తులను ఎ

రేషనింగ్ అమలులో జరుగుతున్న జాప్యం

రాష్ట్రప్రభుత్వాలు జబ్బందులు కలుగుచుని లోక్‌సభలో సుబ్రహ్మణ్యం వివరణ

న ఢి . ఏప్రిల్ 12: లక్షలు పైగా జనాభా వున్న పట్టణాలలోనూ, చట్టబద్ధమైన రేషనింగ్ తమ వాంఛించినంత త్వరగా ప్రవేశపెట్టడం జరగలేదని. ఇందుకు కారణం ఈ సర్వ గైకనడంలో రాష్ట్రప్రభుత్వాలకు గల జబ్బందులేనని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

ఏప్రిల్ మొదటికి చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెడుతామని ప్రభుత్వాన్నే ఒక నిర్ణయం చేయమని కోరిందనీ, సమాయమంత్రి శ్రీ గోవిందమీనన్ చెప్పారు. అందువల్ల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు అయిందన్నారు.

అంతకుముందు శ్రీ నారాయణదాస్ అడిగిన ప్రధాన ప్రశ్నకు జవాబిస్తూ, దేశంలో మొత్తంమీద ఆహారధాన్యాల కొరతవున్నదన్న సిద్ధాంతం ప్రాతిపదికగా, ఆహారవిధానం రూపొందించటం జరిగిందని శ్రీ గోవిందమీనన్ చెప్పారు. నాలుగవ ప్రణాళికాంతానికి స్వయంసమృద్ధి సాధించాలన్నది ప్రభుత్వ లక్ష్యమనీ, ప్రస్తుత కొరతపరిస్థితిదృష్ట్యా ధరల అదుపు, వినియోగదార్ల చిక్కుల తగ్గింపు, వివిధరాష్ట్రాల మధ్య సాధ్యమైనంతవరకూ త్యాగంలో సమానత్వం సాధించే దృష్టితో రూపొందించ బడిన పంపిణీ విధానం; మొదలైనవి అమలు చేయటంలో ప్రభుత్వం ప్రధానమైనప్రాత్రను చేపట్టనదని ఆయన అన్నారు.

ఈ విధానంలో మొదటి మెట్టుగా, ప్రభుత్వం విస్తృతమైన పంపిణీవ్యవస్థను చేపట్టిందని శ్రీ గోవిందమీనన్ చెప్పారు. ఈ వ్యవస్థని నిలబెట్టేందుకు, దేశీయంగా అభివృద్ధి చెందుతున్నవాటి పాత్రమైనంత ఎక్కువ భాగం సేకరించి, విదేశాలనుంచి దిగుమతి చేసుకున్నవాటితో వాటిని కలిపేందుకు చర్యలు తీసుకోవటం జరిగింది. మిగులు రాష్ట్రాలలో గరిష్ఠపరిమితిలో సేకరణ జరిపేందుకు ఆదనపు నిల్వలను మిగులు రాష్ట్రాలకు బదలాయించేందుకు, అంతర్రాష్ట్ర రవాణాపై నిర్బంధాలు విధించటం జరిగింది.

చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టటం ద్వారా, అధిక కొనుగోలుశక్తిగల ప్రాంతాలను దిగ్బంధం చేసేసి, దేశంలోని యితరప్రాంతాల ఆహారధాన్యాలపై ఆ ప్రాంతాల ఆకర్షణ శక్తిని తగ్గించాలన్నది ప్రభుత్వవిధానంలో ఒక భాగమని సహాయమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం పూర్తిఅయితే, దేశంలో ఆహార ధాన్యాలు స్వేచ్ఛగా రవాణాచేసే అవకాశాన్ని పురస్కరించుకుంటానికి వీలుకలుగుతుందన్నారు.

గుంటూరు పురవాటిక సంఘ కార్యవర్గం

గుంటూరు, ఏప్రిల్ 11 : గుంటూరు పురపాలకసంఘ సమావేశంలో క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. శ్రీయుతులు అబ్దుల్ సలాం, బందా కోటేశ్వరరావు, ఎం. నారాయణస్వామి, పి. అనూయమ్మ, జీవరత్నం, వెంకటయ్య, కె. వెంకటేశ్వరులు (కమ్యూనిస్టులు) చెయిర్మన్, వైస్—చెయిర్మన్‌లు ఎక్స్‌ఆఫీషియో సభ్యులు.

ప్రతిపక్షాల సభ

శ్రీ తెన్నేటి ఆహ్వానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 11: ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, ప్రతిపక్షాలకు ఒక ఎన్నికల కార్యక్రమం, ఒక ఎన్నికల ప్రణాళిక రూపొందించేందుకు ఏప్రిల్ 29 వ తేదీ సాయంకాలం 4—30 గంటలకు శాసనసభ భవనంలోని మేధావుల డెమోక్రాట్ల గదిలో సమావేశం కావడానికి ప్రతిపక్షపార్టీలకు ఇవ్వాళ ఆహ్వానాలు పంపారు.

శ్రీ విశ్వనాథం వారికి వ్రాసిన ఉత్తరంలో ప్రస్తుతం కాంగ్రెసు ప్రభుత్వం స్వరాజ్యం ఏర్పడినప్పటినుంచి ప్రజలలోను, విధానకర్తలలోను పెరుగుతున్న రాపేలవల్ల ప్రజలలో వారిపై అసంతృప్తి కలిగిందనీ, మూడు ఎన్నికలలో ఏ పక్షానికీ పట్టం కట్టలేక ప్రణాళిక పెట్టుకుని కాంగ్రెసును పోటీలో తేకపోయినవనీ, అందువల్ల అన్నిపార్టీలూ ఏర్పడ్డమైన ఒక ప్రణాళిక, కార్యక్రమం ఏర్పాటు చేసుకోవలసి వస్తుందనీ, ఆ ప్రణాళిక ప్రజలలో విశ్వాసం కలిగి, ప్రజల ప్రత్యేక ఏర్పాటు చేసుకోవటానికి ధైర్యం కూడా కలుగుతుందనీ, భిన్నమైన అభిప్రాయాలున్న పక్షాలన్నీ ఏకతాభిప్రాయానికి రావడం అంగీకరించి తమ సమస్యలు, వీలైతే అభిప్రాయాన్ని తెలియజేయవలసిందిగా ప్రతిపక్ష నాయకులకు వ్రాసిన కితాబు తెలియజేశారు.

రాష్ట్రస్థాయిలో ఇట్టి ఏర్పాట్లు కావలసి అవసరం వున్నదని, ఈ విషయం వారితో చర్చించాలని శ్రీ రాంగోపాల్‌పేటగారికి కూడా శ్రీ విశ్వనాథంగారు రాశారు.

ఎన్నికలు

(10 వ పేజీ తరువాయి

నుంచింది. ఈ ఆదనపు పోలింగ్‌స్టేషన్ల ఏర్పాటుతో మొత్తం స్టేషన్లసంఖ్య రెండు వేల లక్షలవుతుంది.

శాసన సభ పార్లమెంటరీ నియోజక వర్గాలకు ఒకేసారి త్వరితగతిగా బాలట్ పత్రాలను లెక్కపెట్టేందుకుగాను, లెక్కింపు వద్దతిలో కొన్ని మార్పులు జరగాలన్న సూచనను సమావేశం పరిశీలించింది.

ఎన్నికల కార్యక్రమంలో మరింత సమన్వయం సాధించేందుకు, జిల్లా అధికారులకు చట్టబద్ధమైన కొన్ని హక్కులు యివ్వాలన్న సూచనను కూడా సమావేశం పరిశీలించింది. ఈ విషయంలో అవసరమైన చర్య తీసుకొనాలని ప్రతిపాదించబడింది.

లెక్కింపు త్వరగా జరిగేందుకు గాను, బాలట్ పత్రాలు మరింత త్వరగా అయ్యేందుకు ఏర్పాట్లు చేయవలసిందిగా శ్రీ సుందరం, ఎన్నికల అధికారులను కోరారు. బాలట్ పెట్టెల రవాణా ఏర్పాట్లు చాలినంతగా లేవని, గత పార్లమెంటరీ ఎన్నికలలో పెక్కుమంది రిటర్నింగ్ ఆఫీసర్లు తమకు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

బాలట్ పత్రాల అచ్చు విషయంలో, ప్రభుత్వ ముద్రణాలయాల్లో వీటిని అచ్చు వేయటంలో వికేంద్రీకరణ అమలు చేయాలని, అవసరమైతే ఈ అచ్చు పనిలో కొంత భాగం ఆమోదం పొందిన ప్రైవేటు ముద్రణాలయాలకు అప్పగించాలని శ్రీ సుందరం అన్నారు. బాలట్ పత్రాల ముద్రణ కేంద్రీకరణ వల్ల, వాటి నష్టంలో జాప్యం జరుగుతున్నదన్నారు.

మధ్యతరహా ట్రాక్టర్ల తయారీకి కొత్త ఫ్యాక్టరీ

ప్రభుత్వరంగంలో ఏర్పాటుకు నిర్ణయం: పరిశ్రమల మంత్రి సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12—ట్రాక్టర్ల తయారీకి ప్రస్తుతం కల కర్మాగారాలను తమ ఉత్పాదన శక్తిని పీల్చివంత ఎక్కువ స్థాయికి విస్తరించ తీసుకునేందుకు అనుమతించటం జరిగింది. అంతే కాక కొద్ది హార్స్‌పవర్ కల ట్రాక్టర్లు తయారు చేసేందుకు చెకోస్లావాకియా సహకారంతో ప్రభుత్వ రంగంలో ఒక కొత్త కర్మాగారాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ తమ శాఖ తాలూకు పార్లమెంటు ఇష్టాగోష్ఠి సభలో సంఘ సమావేశంలో ఈ సంగతి తెలియజేశారు.

నాలుగవ ప్రణాళిక తొలి భాగంలో వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి ఉండటం దృష్ట్యా, రైతులకు, ట్రాక్టర్లు, తదితర వ్యవసాయ యంత్రాలు, విడిభాగాలు సరసమైన ధరలకు లభించజేయడానికి ప్రభుత్వం తన పెట్టిన చర్యలేమిటని సభ్యులు ఆయనను అడిగారు.

శ్రీ సంజీవయ్య ఇందుకు ప్రత్యుత్తరమిస్తూ, నాలుగవ ప్రణాళికాంతానికి 40 వేల ట్రాక్టర్లకు గిరాకీ ఉంటుందనీ, ప్రస్తుతం 28 వేల ట్రాక్టర్ల తయారీకి లైసెన్సులు ఇవ్వటం జరిగిందనీ, ఇప్పుడున్న ఫ్యాక్టరీలను వీల్చివంత ఎక్కువ స్థాయికి తమ ఉత్పాదక శక్తిని విస్తరించజేసుకునేందుకు అనుమతించటమైందనీ వివరించారు. ప్రభుత్వ రంగంలో కొత్తగా ఏర్పాటు చేయదలచుకున్న కర్మాగారం 20 హార్స్ పవర్ ఉండి 12 వేల మధ్యతరహా ట్రాక్టర్లు, 28 వేల వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తుందనికూడా చెప్పారు. ఈ కర్మాగారానికి సంబంధించిన ప్రాజెక్టు నివేదిక సంవత్సరాంతానికి అందవచ్చునని తెలియజేశారు.

దిగుమతి చేసుకునే విడిభాగాలలో పన్నేవీడు ప్రారంభానికి 20 హార్స్‌పవర్ ట్రాక్టర్ల తయారీ ప్రారంభం కాగలదని మంత్రి తెలియజేశారు.

మరనాళ్లకు సంబంధించినంతవరకూ నాలుగవ ప్రణాళికాంతానికి సాలుసరి 60 వేలు కావలసివస్తాయని శ్రీ సంజీవయ్య తెల్పారు.

సిమెంటుపై కంట్రోలు రద్దు చేసిన దరిమిలా, సిమెంటు సరఫరా పరిస్థితిని, గ్రామ సీమలలో లఘు పరిశ్రమల భవిష్యత్తును గూర్చి కూడా సమావేశం చర్చించింది.

అభ్యంతరాలు సాధన సంపత్తిని గూర్చి, ఏ పరిశ్రమలు పెట్టే అవకాశం ఉంటుందన్న విషయాన్ని గూర్చి జిల్లా స్థాయిలో పంచవర్షాలు జరిగాయని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఇలాంటి సర్వేలు మరి కొన్ని జరుగుతాయనీ, గ్రామ సీమలలో పరిశ్రమలను వికేంద్రీకరించేందుకు చర్యలు తీసుకోగలమనీ వివరించారు.

రాజమండ్రి పేపరు మిల్లు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 12 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికా నిరీక్షకులతో మాట్లాడుతూ రాజమండ్రి పేపరుమిల్లు వ్యవహారాల గురించి యిలా చెప్పారు:

[illegible] ప్రైవేటీ అనుమతి [illegible] ఇదివరకే [illegible] చెప్పాను. విస్తరణ [illegible] దీనికి 9 కోట్ల రూపాయలు అవుతాయి. [illegible] రెండు కోట్ల రూపాయలు [illegible]. మిగిలిన 7 కోట్లు [illegible] ప్రైవేటీ ఆధ్వర్యంలో [illegible] 7 కోట్లు [illegible] ఆధ్వర్యం [illegible] ప్రభుత్వం ఉద్దేశం.

"పరిపాలన పరమైన సంఘటనలు [illegible] ప్రత్యేక పరిస్థితులు జూన్ నాటికి తగు [illegible] చేయగలమని [illegible]."

అగ్నిప్రమాదంలో తల్లి, పిల్లలు దుర్మరణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12: మెహదీ లోని [illegible] ప్రాంతంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో [illegible] పిల్లల ఇద్దరు దుర్మరణ పాలయినట్లు ఇక్కడ అధికారవర్గాలకు తెలుసు చ్చింది.

ఈ ప్రమాదం [illegible] సంభవించింది తెలియవలసి. అగ్ని ప్రమాదంలో ఒక యిల్లు కాలిపోయింది.

మాస్కోలో లారీ డ్రైవరు ఆత్మాహుతి

మాస్కో, ఏప్రిల్ 12 : వియత్నాం పోరాటంలో పాల్గొనడానికి కమ్యూనిస్టు అధికారులు భవుకు అనుమతిని యివ్వనందుకు నిరసనగా ఉక్రేనియన్ లారీ డ్రైవరు ఇక్కడి లూబ్యాంకా జైలు బయట నిప్పంటించుకొన్నాడని, గత ఆదివారం అనుపత్రికలో మరణించాడని యువ్ వర్గాలవారు వెల్లడించారు.

వరంగలు బీడీ కార్మికుల సమ్మె

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10 : వరంగల్లు లోని అరు బీడీ ఫ్యాక్టరీలలోని 1300 మంది కార్మికులు, తమ వేతనాలలో నూటికి 25 శాతం పెంచుట కోరుతూ మొన్నటినుంచి నిరవధిక సమ్మెచేస్తున్నారు.

పశ్చిమగోదావరి జిల్లానుంచి బియ్యం

ఏప్రిల్‌లో హైదరాబాదు విశాఖలకు మాత్రమేనట

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 11 : పశ్చిమగోదావరిజిల్లానుంచి యూనెలలో విశాఖపట్నం, హైదరాబాదులకు మాత్రం వెయ్యేసి టన్నుల వంతున సార్వాబియ్యం సరఫరా కాగలదనీ గడ్డురోజులలో స్థానిక అవసరాల నిమిత్తం ప్రభుత్వం ఐదువేల టన్నుల బియ్యాన్ని నిల్వ చేస్తారనీ అధికారవర్గాలద్వారా తెలిసింది.

పశ్చిమగోదావరిజిల్లాలోని వ్యాపారులవద్ద 30 వేల టన్నుల బియ్యం, 40 వేల టన్నుల ధాన్యం ఉన్నాయి. ప్రభుత్వంవద్ద, వ్యాపారుల వద్ద ఉన్న నిల్వలను ఆ జిల్లాలోనివారికి మాత్రమే సరఫరా చేస్తే, అరునెలలకు సరిపోతాయి.

గత నెలాఖరువరకు పశ్చిమగోదావరిజిల్లా నుంచి సార్వాబియ్యం 48 వేల టన్నులు కేరళకు, ఏడువేల టన్నులు మైసూరుకు, 54 వేల టన్నులు రాష్ట్రంలోని లోటు జిల్లాలకు సరఫరా చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని గిడ్డంగులలో 29 వేల టన్నుల బియ్యం నిల్వవున్నాయి.

కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణశిబిరం

హైదరాబాద్, ఏప్రిల్ 11 : మే 27, 28 జహీరాబాద్ నెహ్రూ స్మారక ఉత్సవ సందర్భంగా నిజాం కాంగ్రెసు సంఘం రెండు రోజుల పాటు కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరాన్ని నడుపుతున్నది. శిబిరంలో పాల్గొనవలసిన శిక్షణ కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా ఈ శిబిరం విద్యాపరమైన పాల్గొనవచ్చు [illegible] 600 మంది కార్యకర్తలు శిక్షణ పాల్గొనవచ్చునని అనుకుంటున్నారు.

కాంగ్రెసు సిద్ధాంతాలు, ఆర్థిక స్వావలంబనాన్ని సాధించడానికి కాంగ్రెసుప్రభుత్వం చేసిన పని రాష్ట్రస్థాయి ఎన్నికలకు సంబంధించిన విషయాలు ఈ కార్యకర్తలకు బోధిస్తారు. శిక్షణ అవసరం కలిగిన గ్రామాలనుంచి కాంగ్రెసు అభ్యర్థులు, కార్యకర్తలు గురించి [illegible] బోధం చేయాలని ఉద్దేశ్యం.

రాష్ట్రంలో కొత్త ట్రేడ్ యూనియన్‌లు

హైదరాబాద్, ఏప్రిల్ 11 : భారత్ ట్రేడ్ యూనియన్‌ల చట్టం ప్రకారం కింది యూనియన్‌లు రిజిస్టరు అయినవి

హమాలీ లేబర్ యూనియన్, శివపల్లి, సుపూర్ స్టేషన్, అధ్యక్షుడు శ్రీ జి. చంద్రమౌళి, కార్యదర్శి శ్రీ పి. మల్లయ్య.

అనంతపురంజిల్లా సహకార కేంద్ర బ్యాంకి ఉద్యోగుల సంఘం, అనంతపురం, అధ్యక్షులు శ్రీ ఎస్. రామస్వామిరెడ్డి, కార్యదర్శి శ్రీ బి. వెంకటనారాయణరెడ్డి.

పర్వతాయ్ టెక్స్‌టైల్స్ కార్మిక సంఘం, కాకినాడ, శ్రీ సి.సి.కె. రావు అధ్యక్షులు, శ్రీ సి. హెచ్. అప్పారావు కార్యదర్శి.

ఎన్.ఎస్.పి. మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్తర జయపురి, అధ్యక్షులు శ్రీ జె. సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ పరంధామయ్య.

ఎక్కువ పండనిచ్చే కొత్త వరి వంగడం

రాజేంద్రనగర్ వ్యవసాయ శిక్షణాలయ సిబ్బంది పరిశోధన ఫలితాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12—తైచుంగ్ నేటివ్—1 వరివంగడంకంటే ఎక్కువ ఫలసాయాన్ని, రాబడిని యిచ్చే కొత్త రకం వరి వంగడాన్ని రాజేంద్రనగర్ వ్యవసాయక కళాశాలవారు కనుగొన్నారని ఇక్కడ తెలియవచ్చింది.

ఐ. జి. 2110 అనే పేరుగల ఈ కొత్త రకం వంగడంవల్ల హెక్టర్‌కు 4480 కిలోల ధాన్యం పండింది. దీని విలువ 2106 రూపాయలు వుంటుంది. తైచుంగ్ నేటివ్—1 అయితే హెక్టర్‌కు 4181 కిలోల పంట లభిస్తుంది. దాని విలువ 1631 రూపాయలు వుంటుంది.

వ్యవసాయ కళాశాలవారు ఇప్పుడు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ప్రయోగాలు ఇదివరకటి ఫలితాలను ధ్రువీకరించినట్టయితే కొత్త రకం వరి వంగడం ఆంధ్ర రైతాంగం దృష్టిని యిట్టే ఆకర్షిస్తుంది.

వ్యవసాయక కళాశాలలో అగ్రోనమీ విభాగం వారు నాలుగు వేర్వేరు పండులో వేర్వేరు విధాలుగా ఎరువులను ఉపయోగించి హెక్టర్‌కు సరాసరిన సైన తెల్పిన పంటను పండించారు. అగ్రోనమీ విభాగం అధిపతి శ్రీ ఆర్. సూర్యనారాయణరావు అధ్వర్యాన విభాగం సిబ్బంది ఈ పరిశోధన జరిపారు.

మద్రాసునుంచి తీసుకొని వచ్చిన ఐ. జి. 2410 వంగడాన్ని తైచుంగ్ నేటివ్—1 తోపాటు హెక్టర్‌కు సరుసగా 45,90, 135 కిలోల నైట్రోజన్ ఎరువులను వేసి పెంచారు. 45 కిలోలు, 90 లోలు ఎరువు వేసినప్పుడు ఐ. జి. 2410 రకం, తైచుంగ్ నేటివ్‌కంటే ఎక్కువ ఫలసాయాన్ని యిచ్చింది. అయితే 135 కిలోల ఎరువును వేసినప్పుడు మాత్రం తైచుంగ్ నేటివ్—1 వల్ల హెక్టర్‌కు 6053 కిలోల ధాన్యం లభించింది. ఐ. జి. 2410 రకం వల్ల 5763 కిలోల ఫలసాయం వచ్చింది. రేటు చాలా తక్కువగా వున్నందువల్ల ఈ వ్యత్యాసానికి అంత ప్రాముఖ్యంలేదనీ, పొయ్యి విషయంలో ఐ. జి. 2410 కి, తైచుంగ్ నేటివ్‌కంటే 348 రూపాయలు ఎక్కువ ఖర్చవుతుందని పరిశోధకులు అంటున్నారు.

ఐ. జి. 2410 రకం విషయంలో హెక్టర్‌కు 90 కిలోల పత్రజని ఎరువులను వేసినట్లయితే5211 కిలోల పంట, తద్వారా 2032 రూపాయల రాబడి వస్తుంది.

హెక్టర్‌కు 135 కిలోల ఎరువును వేయగా, వచ్చే 5763 కిలోల పంటతో పోల్చి చూస్తే పై విధానం చాలా లాభదాయకంగా వుంది. దేశంలో ఎరువులకు కొరతగా వున్న ప్రస్తుత సమయంలో ఇది లాభదాయకమైనదని భావిస్తున్నారు.

అంతే కాకుండా ఈ కొత్తరకం వంగడం వల్ల ఎక్కువ గడ్డి లభిస్తుంది. తైచుంగ్ నేటివ్—1 లో పోల్చితే క్రిమి నిరోధక శక్తి ఈ వంగడానికి ఎక్కువగా ఉంది.

ప్రస్తుతం రెండు ఎకరాలలో విస్తృతంగా పరిశోధన జరుపుతున్నారు. దీని ఫలితాలు మే నెలాఖరుకు తెలుస్తాయి.

శిక్షణాశాల అధ్యాపకులకు ఒకేవిధమైన వేతనాలు

కేంద్ర విద్యామంత్రికి విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 11 : అనుబంధ శిక్షణాశాల అధ్యాపకులకు ఒకేవిధమైన వేతనం స్కేళ్లను ఆమోదించవలసిందిగా కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎం.సి. చాగ్లాకు ఒక లేఖ రాసి పంపారు. తమకుకూడా ఒకేవిధమైన వేతన స్కేళ్లు ఆమోదించవలసినదిగా వారు కోరారు.

థాపా కు ఇందిరాగాంధి హామీ

(10 వ పేజీ తరువాయి)

(తాము పర్యటించిన దేశాలు) బాగా అవగాహన చేసుకున్నాయనీ, ఈ సమస్యలను పరిష్కరించడంలో భారత్ చేస్తున్న కృషిని వారు శ్లాఘించారనీ శ్రీమతి గాంధి తెలియజేశారు.

నేటి చర్చలలోకూడా తాష్కెంట్ ప్రస్తావన వచ్చింది. ఈ ప్రకటన వివరాలను నేపాల్ ప్రధానమంత్రికి శ్రీమతి గాంధి వివరించారు.

భారత, పాకిస్తాన్‌దేశాలు ఆర్థికంగా అభివృద్ధిపొందడానికి శాంతి ముఖ్యమనీ, అందుకు తాష్కెంట్ ప్రకటనకు కట్టుబడి ఉండాలనే భారతదేశం అభిలషిస్తున్నదనీ, శ్రీమతి ఇందిరాగాంధి పునరుద్ఘాటించారు. ఈ ఉభయ దేశాలమధ్య ఆర్థిక, సాంస్కృతిక సహకారం వల్ల, ఈ దేశాల సంబంధాలు పటిష్టం కాగలవనీ, దీనివల్ల తాష్కెంట్ ప్రకటన లక్ష్యాలను సాధించే వీలుకలుగుతుందనీ ఆమె చెప్పారు.

తాము ఇటీవల పర్యటించిన దేశాలన్నీ తాష్కెంట్ ప్రకటనకు హర్షం తెలిపాయనీ, ఇది తప్పక అమలుజరగాలనే వారు అభిలషిస్తున్నారనికూడా శ్రీమతి గాంధి తెలియజేశారు.

నేపాల్ రావలసిందని శ్రీమతి గాంధిని శ్రీ థాపా మరల ఆహ్వానించారు.

1965లో తమ భూటాన్ పర్యటనను ప్రస్తావించి, అక్కడకు మరల రావడం తమకెంతో హార్దదాయకమనీ, కానీ ఈ సంవత్సరం రాగలమని ప్రస్తుత పరిస్థితులలో ఇప్పుడే చెప్పలేమనీ భారతప్రధాని చెప్పారు.

భారత, నేపాల్ ఆర్థిక సహకారాన్ని శ్రీ థాపా ప్రస్తావించి, భారత సహాయ బృందం చక్కని కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంక్రింద ఉన్న పథకాలు ఇప్పుడు బాగా అమలుజరుగుతున్నందుకు ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ చర్చలలో ప్రధానమంత్రితోపాటు విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్, విదేశాంగ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా, నేపాల్‌లోని భారత రాయబారి శ్రీ శ్రీమన్‌నారాయన్ పాల్గొన్నారు.

నేపాల్ తరపున శ్రీ థాపాతోపాటు విదేశాంగ, ఆర్థికశాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈనెల 9 వ తేదీన ఢిల్లీలో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి ప్రారంభోపన్యాసం జరుపుతున్నప్పటి ఫోటో. ఇందులో ప్రధానికి ఎడమవైపున కేంద్ర విదేశీయాంగమంత్రి శ్రీ నందా, ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ హాజరు, ఫోటోలో ఎడమవైపున అస్సాం, బీహార్, జమ్మూ, కాశ్మీర్ ముఖ్యమంత్రులనుకూడా చూడవచ్చు

గ్రామీణ విద్యుదీకరణలో జరుగుతున్న జాప్యం

మెట్టప్రాంతాలపట్ల ప్రభుత్వంఅశ్రద్ధ లోక్‌సభలో స్వతంత్ర, కాంగ్రెస్‌సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం చాలా మందకొడిగా సాగుతున్నదని, లోక్‌సభలో నిన్న స్వతంత్ర, కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ పద్దులపై చర్చను ప్రారంభిస్తూ, పుష్కలంగా వర్షాలు పడే ప్రాంతాలలో డాంలు కట్టటానికి ప్రభుత్వం వందలకొద్ది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని స్వతంత్ర సభ్యుడు శ్రీ సి.ఎల్. నరసింహారెడ్డి (ఆంధ్ర) అన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన కారణం చెప్పి, మెట్ట ప్రాంతాలకూ, వాటికి ప్రభుత్వం పక్షపాతం చూపిస్తున్నదని శ్రీ రెడ్డి అన్నారు. రాయలసీమ ప్రజల కష్టాలను ప్రస్తావిస్తూ, తొలకలోంటి భారీ పారిశ్రామిక సంస్థలపై అభివృద్ధికి మొత్తాలను ఖర్చుపెడుతున్న ప్రభుత్వం కొన్నిప్రాంతాలను విస్మరించటం అమానుషంకాదా అని ఆయన ప్రశ్నించారు.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం సరిగా నిర్వహించటం లేదని చెబుతూ, మెట్ట ప్రాంతాలలో విద్యుదీకరణ జరిగిన 75 శాతం పంపుసెట్లకు విద్యుత్ సరఫరా చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు.

రైతులు ఉపయోగించుకునే విద్యుత్ యంత్రాలపై రాబట్టే పన్ను విషయంలో మరింత ఉదారంగా ఉండాలని ఆయన అన్నారు. విద్యుచ్ఛక్తి వంపును ఉపయోగించుకున్నా మానినా రైతు ఒక్కొక్క హార్స్‌పవరుకు 35 రూపాయల చొప్పున కట్టవలసి వస్తున్నదనీ, మూడు రూపాయలకన్నా ఎక్కువ పన్ను విధించరాదనీ, ఆయన కోరారు.

భారత్‌కు వ్యతిరేకంగా పాక్ చైనాల కుమ్మక్కు

టాంకుల సప్లయి నిదర్శనమని స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : పాకిస్తాన్‌కు చైనా 1.59 టాంకులను సప్లయిచేయటం, భారత్‌కు వ్యతిరేకంగా ఆ రెండు దేశాల కుమ్మక్కుకు మరో నిదర్శనమని, ప్రభుత్వం భావిస్తున్నదని విదేశ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో శ్రీ గుల్షన్ ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

పరిస్థితిని ఎదుర్కొనటానికి ప్రభుత్వం అన్నిచర్యలూ గైకొంటున్నదని ఆయన తెలిపారు.

శ్రీ గుల్షన్ ప్రశ్నకు మంత్రి వ్రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

జపాన్ - భారతల సహకారం

సైనికరంగంలో మాత్రం లేదని దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : సైనికరంగంలో భారత్—జపాన్‌ల సహకారానికి సంబంధించిన ప్రతిపాదన ఏదీ లేదని విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ దినేష్ గోస్వామి లోక్‌సభలో డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అడిగిన ప్రశ్నకు తెలిపారు.

భారత, జపాన్‌లమధ్య సన్నిహిత, సౌహార్ద్ర సంబంధాలు నెలకొని వున్నాయని, ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక, రాజకీయరంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవటానికి రెండు దేశాలు కృషిచేస్తున్నాయని ఆయన చెప్పారు.

జకర్తా ప్రకటనకు సింగపూర్ హర్షం

సింగపూర్, ఏప్రిల్ 12 : సింగపూర్‌ను గుర్తించటానికి ఇండోనేసియా ప్రకటించిన సంసిద్ధతపట్ల హర్షం వెలిబుచ్చుతూ, అటుతర్వాత మలేసియా రక్షణ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో సింగపూర్ మలేసియాతో పూర్తిగా సంప్రదింపులు జరుపగలదని, సింగపూర్ విదేశాంగమంత్రి శ్రీ ఎస్. రాజరత్నం నిన్న ప్రకటించారు.



ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ సబ్బుతో ఆనందంగా స్నానం చేయండి! మీరు ఉల్లాసంగాను పరిశుభ్రంగాను మరియు ఆరోగ్యంగాను హాయిగాను వుంటారు. మీకు కలిగే అత్యంత ఉత్సాహంవల్ల లైఫ్‌బాయ్‌తో ఉత్తమమైన సబ్బులో వుండవలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నో మీ వున్నవని మీరు తెలిసికొందురు...

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఎం.టి.ఎస్.L.30-140 తె

** మార్కెట్ ధరలు **

హైదరాబాదు

హైదరాబాద్, ఏప్రిల్ 12 శ్రీ జయ ప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. పసి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. మేడు	100—124
5. కందులు	84 90
6. ఎర్రకందులు చిన్నవి	78—82
7. పెసలు	95—98
8. మినుములు	85—90
9. శనగలు	
10. శనగలు	114—116
11. ఉలవలు	66 6
12. బెల్లము	43—51
13. మిర్చి	300—335
14. వింతవండు	120—180
15. ఉల్లిగడ్డ	15—20
16. గోధుమలు	120—134
17. ఎర్ర గోధుమలు	110—120
18. మక్క గోధుమలు	118—122
19. కుసుమలు	102—108
20. నువ్వులు	19 205
21. ఇతాలి పలుకుచిన్నది	136—152
22. ఇతాలిపలుకు పెద్దది	205 208
23. ఆముదాలు	119—121
24. వత్తి గింజలు	72 75
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	112—115
27. చిన్న కంది పప్పు	100—104
28. మినపప్పు	107—108
29. పెసరపప్పు	125—128
30. శనగపప్పు	
31. పరిశనగపప్పు	10 —105
32. లంకపప్పు	
33. ధనియాలు	245—265
34. ఇలాతికాయ	120—128

వెండి మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 12 : సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, వరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, పోస్ట్ నెంబర్: 43080

1. వెండి 1 కిలోగ్రాము రు. 365—00
2. వెండి 10 గ్రాములు రు 3—70

వ్యవసాయ పన్ను ధరలు

విజయవాడ, ఏప్రిల్ 12 విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 11—4—66 నాడు అందజేసిన ఉత్పత్తి దారులనుండి కొనుగోలుచేయ. టోకుధరల (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220పౌండ్ల పౌనులు).

ధాన్యం

నంబరు :	75 కి.	100 కి
విజయవాడ	రు. 35.25	47.00
కాకినాడ	35.25	47.00
చీరా రు	—	—
అక్కుర్లు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లి గూడెం	29.25	39.00
కాకినాడ	29.25	39.00
ఆముదాలవలస	29.25	39.00
నువ్వుకాయ కాటుకలు		
తాడేపల్లిగూడెం	32.25	43.00
నువ్వులు :		
ఆముదాలవలస	32.25	43.00
మొలకొలుకులు :		
నెల్లూరు	35.2	47.00

మిలుబియ్యం

నంబరు	100 కి.
విజయవాడ	76.02
కాకినాడ	76.02
అక్కుర్లు :	
విజయ వాడ	63.45
తాడేపల్లి గూడెం	63.45
కాకినాడ	63.45
ఆముదాలవలస	63.45
నువ్వుకాయ కాటుకలు :	
తాడేపల్లి గూడెం	69.73
నంబర్లు చీరా రు	—
నువ్వులు : ఆముదాలవలస	69.73
మొలకొలుకులు నెల్లూరు	76.02

పేరుశనగ

కాయలు విజయవాడ	పాతవి :	128.26
	కొత్తవి	115.22
నంద్యాల		—
ఆదోని		128 0
విజయ నగరం		135.50
పప్పు విజయవాడ	పాతవి	193.79
	కొత్తవి	177.50
నంద్యాల		—
ఆదోని		180.00
విజయ నగరం		197.33
నూనె విజయవాడ		366.00
నంద్యాల		—
ఆదోని		372 5
విజయనగరం		402.22

అపరాలు

కందులు	విజయవాడ	77.50
గుంటూరు		82 00
ఆముదాలవలస		—
మినుములు	విజయవాడ	77.50
గుంటూరు		—
ఆముదాలవలస		70.00
పెసలు	విజయవాడ	పాతవి 90.00
		కొత్తవి 90.00
గుంటూరు		—
ఆముదాలవలస		90 00
శనగలు	విజయవాడ	121.1

జొన్నలు

అనంతపురం	తెల :	61.21
నంద్యాల	పచ్చ	—

బెల్లం

హిందూపురం	మొదటిరకం	97.00
	మూడవరకం	70.00
తూర్పు	మొదటిరకం	—
	మూడవరకం	65.00

జీడిపప్పు

అమెరికన్‌రకం	649.[illegible]
దేశవాళి	595.[illegible]6
బడ్డలు	565.83
ముక్కలు	494.13

"ఆకలి చావు"

ఒరిస్సా మంత్రి నిర్వచనం

భువనేశ్వర్, ఏప్రిల్ 12 : ఆకలి చావుకు నిర్వచనం ఏమిటి ?

కేవలం కలివల్ల మనిషి వెంటనే చావడని ఒరిస్సా ఆరోగ్యమంత్రి డాక్టర్ జగన్నాథరావు అంటున్నారు. కూడు చాలినంతగా తీసుకోనకపోవటంవల్ల మనిషిలో వుండే రోగ నిరోధకశక్తి మందగిస్తుంది. తత్ఫలితంగా తేలిగ్గా ఆ వ్యక్తికి రోగాలు తగులుతాయి.

కేవలం నిరాహారం అంటే అది మనిషి చావటానికి ఎంతకాలం పడుతుందని శ్రీ జగన్నాథరావు అభిప్రాయం.

ఈ అభిప్రాయం ఆధారంగా, "ఆకలి చావు"కు నిర్వచనం ఏమిటో ఒరిస్సా శాసన సభాధ్యక్షులు శ్రీ గదాధర్ దత్తు చెప్పారు. తాకాలంపాటు ఒకవ్యక్తి చాలినంతగా ఆహారం తీసుకోనక యిన్నా, బలవర్ధక ఆహారం లేను నకపోయినా రోగాలు తగిలి మరణిస్తే దాన్ని ఆకలి చావు అంటారని ఆయన చెప్పారు.

ఒరిస్సాలోని దుర్భిక్ష ప్రాంతాలలో కలి చావులు సంభవించ యేదా అని, ఆకలి బాధకి నిర్వచనం ఏమిటని రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్షాలవారు అడిగితే మంత్రులిద్దరూ తమ నిర్వచనాలు ప్రకటించారు.

** క్రీడారంగం **

క్రికెట్ ఆటగాండ్రకు బొంబాయిలో సన్మానం

16 మందికి స్వర్ణ పతకాలు : ముగ్గురికి నగదు బహుమతులు

బొంబాయి, ఏప్రిల్ 12 : 1983 అక్టోబరులో ఆస్ట్రేలియా జట్టును వోడించిన భారతీయ క్రికెట్ ఆటగాండ్ర జట్టులోని 16 మంది సభ్యులకు నిన్న స్వర్ణ పతకాలను బహూకరించారు. అందులో ముగ్గురికి—వి.ఎల్. మంజ్రేకర్, ఆర్.ఎస్. మోరే, ఎ.జి. బోర్డేలకు—ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున నగదు బహుమతులనుకూడా ఇచ్చారు.

మహారాష్ట్ర జాతీయ క్రీడాకారులసంఘం నిధి వారు ఈ సన్మానాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ చెరియన్ బహుమతి ప్రదానంకావించారు.

భారత జట్టు నాయకుడు : టపుడి నవాబ్, డి.ఎన్.సర్దేశాయ్, వి.ఎల్.మంజ్రేకర్, హర్భజన్‌సింగ్, ఆర్.ఎస్. మోరే, ఆర్.జి. పడ్కర్ణి, ఇంద్రజిత్‌సింగ్, అబ్బాస్‌అలీబేగ్, రమాకాంత్ దేశాయ్, ఫరూక్ ఇంజనీర్‌లు సభలో పాల్గొన్నారు. ఎం.ఎల్. జయసింహ, ఎస్. దురాని, బి.ఎస్. చంద్రశేఖర్, వి. సుబ్రహ్మణ్యం, ఎ.సి. కృపాల్‌సింగ్‌లు హాజరుకాలేదు.

మహారాష్ట్ర అధ్యక్షుడు, మహారాష్ట్ర అంతరంగిక శాఖమంత్రి శ్రీ డి.ఎస్. దేశాయ్ ఈ సభలో మాట్లాడుతూ టోక్యో ఒలింపిక్ పోటీలలో గెలుపొందిన భారత హాకీజట్టు సభ్యులకు ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌ను రెండుసార్లు సాధించిన విల్సన్‌జోన్స్‌కు కూడా ఇలాంటి సన్మానాన్ని చేయగలమని చెప్పారు.

నాగీ స్మారక ఫుట్‌బాల్ పోటీలు

కాలికట్, ఏప్రిల్ 12 సేట్ నాగీ స్మారక ఫుట్‌బాల్ పోటీలలో కాలికట్ దక్షిణ రైల్వే ఇన్‌స్టిట్యూట్ జట్టు, గోవా కాంతి లాల్ జట్టు నిన్న డ్రా అయ్యాయి. రెండు జట్లు చెరి ఒక గోలును సాధించాయి. వచ్చిన నిముషాలసేపు ఎక్కువ అడినా అటో ఇటో తేలలేదు.

గోవా జట్టు తరపున లాజెస్, రైల్వే జట్టు తరపున కుంజా గోలులను సాధించారు.

తూర్పు ఆఫ్రికా మోటారుపందెం

నైరోబీ, ఏప్రిల్ 12 : నిన్నటితో ఇక్కడ ముగిసిన తూర్పు ఆఫ్రికా మోటారు పందెములో కెన్యాకు చెందిన విన్‌ప్రెస్టన్ తన కారుతో 3000 మైళ్ల దూరం ప్రయాణంచేసి ప్రథమముడుగావచ్చి తాత్కాలిక విజేతగా ప్రకటించబడ్డాడు.

ఈ పోటీలో మొత్తం 88 మంది పాల్గొన్నారు. అయితే 10 కార్లుమాత్రమే చివరికి పోటీలో ఉన్నాయి.

అంతర్జాతీయ చతురంగ పోటీలు

మాస్కో, ఏప్రిల్ 12: ట్రాగాస్ పెట్రోషియన్, బోరిస్ స్పాస్కీలమధ్య ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ చతురంగ పైనల్స్‌లో మొదటి మ్యాచ్ నిన్న డ్రా అయింది. రెండవ మ్యాచ్ రేపు బుధవారంనాడు జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ అగ్నికులక్షత్రియ సంఘ కార్యవర్గ సమావేశం 16 వ తారీఖు మధ్యాహ్నంరెండున్నరగంటలకు బందరులోని ప్రెసింగ్ హాలులో జరుగుతుంది. శ్రీ పెదసింగు లక్ష్మణరావు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతవహిస్తారు అని ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. హనుమంతరావు తెలియచేస్తున్నారు.

* * *

గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశం 13 వ తేది సాయంత్రం 4 గంటలకు దేచ్చంలూకా పడింపల్లి గ్రామంలో జరుగుతుంది అని ప్రధాన కార్యదర్శి శ్రీ పులిపాక సుబ్బారావు తెలియచేస్తున్నారు.

మిర్చి

గుంటూరు	జి. 2. ఒకటవరకం	—
	జి. రెండు 2వ రకం	—
	జి. 2. వర్తరకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	—	—

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు)	కొత్తవి :	పాతవి :
విజయవాడ :	180.00	370.00
రాజమండ్రి :	200.00	300.00
పాలకొలు :	125.00	250.00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	—
	కామ్మారు	—
	దుంపలు	—
కడపలో	కొమ్ములు	102.80
	దుంపలు	83.00

జనపనారి

విజయనగరం	మొదటిరకం	120.57
	రెండవరకం	116.55
	మూడవరకం	111.19
ఆముదాలవలసలో	మొదటిరకం	116.00
	రెండవరకం	110.00
	మూడవరకం	107.33

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఏప్రిల్ 12

వెండి కిలోగ్రాం	రు. 380—00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు 3—88

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడ	రు. 380—00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాములు	రు. 143 0
కోడి పటాటి	

ఆముదం

10 కిలోగ్రాముల	
గురువతూరు	రు 30.0

కొబ్బరినూనె

పులస్ కంపెనీ	రు 83—50
[illegible]	రు 83—00
రాజా	రు 83—00

వేరుశెనగపిండి

72 కిలోల బస్తా	రు. 40—00

Printed and published for Nageswara Rao Estates (Private Ltd. by S. Kudha Krishna at The Andhra Patrik Press, Gandhinagar, Vijayawada 3, Editor S. Sambhu Prasad, phone Vijayawada 2667, 2660.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇండియన్ మెడిసన్ డిపార్టుమెంటు
నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్‌లోని ఆయుర్వేద,యూనాని ప్రభుత్వ వైద్యశాలలలో కొన్ని కాంపౌండర్ల భాలీలకు అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థుల వయస్సు 1—7—66 తేదీ నాటికి 18 సం.లకు లోపుగను, 30 సం.లకు మించి యుండరాదు. ఈ క్రింది అర్హతలు కలిగియుండవలెను.

1. III ఫారము లేక సమాన పరీక్షలో ఉత్తీర్ణత.

2. మద్రాసు, ఇండియన్ మెడిసన్ బోర్డు అప్ ఎగ్జామినర్స్ వారిచే ఇండియన్ మెడిసన్‌నందు (ఆయుర్వేద లేక యూనాని—ఆయా సందర్భములనుబట్టి) అర్హతను సూచిస్తూ, యివ్వబడిన డిప్లమా లేక హైదరాబాద్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్‌చేగాని లేక హైదరాబాద్ నిజామియా తిబ్బీకళాశాల ప్రిన్సిపాల్‌చేగాని లేక ఏ గుర్తింపబడిన సంస్థచేగాని ఆ యా బట్టలలో అర్హతను సూచిస్తూ యివ్వబడిన కాంపౌండర్ల సర్టిఫికేట్. (హెచ్చు అర్హతలు గల అభ్యర్థులుకూడ పరిగణింపబడుదురు).

ఎన్నికకాబడిన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ఎచ్చెర్ల పని పనిచేయుటకు సంసిద్ధముగ నుండవలెను. ఈ క్రింది వివరములు గల దరఖాస్తులను, సర్టిఫికెట్లు అటెస్టెడ్ కాపీలతో పాటు ఈ క్రింది సంతకముదారునికి 22—4—1966 న లేక ఆలోగా చేరునట్లు పంపవలెను.

అవసరమైనచో తమ స్వంత ఖర్చులపై హైదరాబాద్‌లో ఇంటర్వ్యూకు హాజరగుటకు అభ్యర్థులు సిద్ధముగా నుండవలెను.

1. పేరు (పిడి అక్షరములలో)
2. పుట్టిన తేదీ :
3. అర్హతలు (ఎ) సాధారణ విద్యార్హతలు, (బి) సాంకేతిక విద్యార్హతలు.
5. పూర్తి చిరునామా.

(సం) జి హనుమంతరెడ్డి
స్పెషల్ ఆఫీసర్,
ఇండియన్ మెడిసన్ డిపార్టుమెంటు